Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ | సంపుటి:14 | సంచిక:223 | సోమవారం | జనవరి 05, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vijayawada | Vol.No.14 | Issue No.223 | Monday | 05, January 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్

ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు

రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ

2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్

వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది.

మిగతా 2లో..



# కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య

రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం

కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన 15 ఏళ్ల బాలుడి అవయవదానం

ఐదుగురికి ప్రాణం పోసిన బాలుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రశంస

వారి నిర్ణయం ఎంతో ఆదర్శనీయమన్న ముఖ్యమంత్రి

గుండె మార్పిడి చేసిన తిరుపతి పద్మావతి ఆసుపత్రి వైద్యులకు అభినందనలు

2

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం

వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇదికీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం

రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు

## దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

- విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం

- మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోంది. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ... ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు.

మిగతా 2లో..

## అవయవాల దాన జీవన్మృతుల కుటుంబ త్యాగాలు స్ఫూర్తిదాయకం

రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని అందచేయాలి!

సీఎం చంద్రబాబుకు మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తి

2025లో రికార్డు స్థాయిలో 301 అవయవాల సేకరణ

వీటిని ఇచ్చిన వారిలో 69 మంది పురుషులు, 24 మంది మహిళలు

ఆదర్శంగా కర్నూలు బాలుడి తలిదండ్రులు మంత్రి సత్యకుమార్



2

## జగన్ వల్లే రాయలసీమ 'లిఫ్ట్' నిలిచిపోయింది..



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

2020లోనే ఎన్జీటీ ఆదేశంతో నిలిచిన ఎత్తిపోతల పథకం

నీలి మీడియాలో కూటమి ప్రభుత్వంపై విషపు రాతలు

డ్రామాలు ఆడడం, బురద జల్లడం జగన్ కు అలవాటే..

గతంలోనూ కుప్పానికి నీరంటూ సినిమా సెట్టింగ్ లు

మరుసటి రోజు బుల్డోజర్ తో గేటు తొలగింపు

రాయలసీమ ద్రోహి జగన్* రాయలసీమకు సాగు, తాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదే..

ఏపీ నీటి హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు... : మంత్రి సవిత స్పష్టీకరణ



2

## ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి

భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్

మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం: ప్రధాని మోదీ

వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్

క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ

భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



వారణాసి:భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## ఏ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ ఎత్తిపోతలను ఆపాడో చంద్రబాబు చెప్పాలి

-మాజీ మంత్రి సాకె శైలజానాథ్

2

## విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

హోంమంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి
విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, అప్పట్లో విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు.

మిగతా 2లో..



# సంపాదకీయం

## హెచ్-1బీ ఉన్నా అమెరికా కల 'కల'గానే.. వీసా చేతిలో ఉన్నా భారత్‌లోనే బందీ!




ఒకప్పుడు హెచ్-1బీ వీసా అంటే అమెరికాలో ఉజ్వల భవిష్యత్తుకు పాస్ పోర్ట్. కానీ ఇప్పుడు వీసా అనేక మంది పాలిట సంకెళ్లుగా మారుతోంది. వీసా అప్రూవల్ వచ్చి.. స్టాంపింగ్ పూర్తయినా ఏడాదిన్నరగా భారత్ లోనే ఉండిపోవాల్సి వస్తున్న ఒక యువతి దీన కథ ఇదీ.. ప్రస్తుత ఐటీ రంగంలోని గందరగోళానికి అద్దం పడుతోంది.హెచ్1బీ వీసా ప్రక్రియలో లాటరీ తగలడమే అదృష్టం అనుకునే రోజులు పోయి ఇప్పుడు లాటరీ తగిలి అప్రూవల్ వచ్చి పాస్ పోర్ట్ పై స్టాంపింగ్ పడ్డా కూడా అమెరికా వెళ్లలేని విచిత్ర పరిస్థితి నెలకొంది. తాజాగా ఒక 28 ఏళ్ల యువతి ఎదుర్కొంటున్న ఇబ్బంది సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. 2025 నవంబరులోనే ఆమెకు వీసా ఆమోదం లభించింది. కానీ నేటికి ఆమె భారత్ లోనే ఉండి క్లయింట్ కోసం రాత్రిపూట విధులు నిర్వర్తిస్తోంది.వీసా ఉన్నా ఆమెను ఆన్‌సైట్‌కు పిలవకపోవ డానికి ప్రధాన కారణం ఆర్థిక భారం. క్లయింట్ సంస్థలో నాయకత్వ మార్పులు రావడం.. ఖర్చులు తగ్గించు కోవాలనే నిర్ణయం తీసుకోవడం ఆమె పాలిట శాపంగా మారింది. ఉద్యోగిని అమెరికా తీసుకెళ్లడానికి అయ్యే ప్రయాణ, వసతి ఖర్చులను భరించడా నికి కంపెనీలు వెనకాడుతున్నాయి. అమెరికాలో ఉండి చేసే పనిని భారత్ నుంచే తక్కువ జీతంతో చేయించుకోవ చ్చనే ధోరణి క్లయింట్లలో పెరిగింది. భారత్ నుంచి పనిచేస్తున్నా కనీసం జీతం పెంచడానికి కూడా క్లయింట్లు ఒప్పుకోవడం లేదు.గత ఏడాదిన్నరగా నా జీవితం స్తంభించిపోయింది అని ఆ యువతి ఆవేదన వ్యక్తం చేస్తోంది. కేవలం కెరీర్ మాత్రమే కాదు.. ఆమె వ్యక్తిగత జీవితం కూడా ఈ అనిశ్చితిలో చిక్కుకుంది. ఏ దేశంలో ఉండాలో క్లారిటీ లేకపోవడంతో పెళ్లి సంబంధాలు కూడా చూసుకోలేకపోతు న్నాను. చేతిలో వీసా ఉండి కూడా భవిష్యత్తు అంధకారంగా మారింది అని ఆమె పేర్కొన్నారు. మారిన నిబంధనలు.. పెరిగిన నిఘా అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం (యూఎస్.సీఐ ఎస్) ఇటీవల కాంప్లయెన్స్ రూల్స్‌ను కఠినతరం చేసింది. దీనివల్ల కంపెనీలు హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకో వడానికి భయపడుతున్నాయి. ఒకవేళ ఉద్యోగి కంపెనీ మారదామనుకున్నా.. కొత్తగా హెచ్-1బీ ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు వేయడం.. భారీ ఫీజులు చెల్లించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాహసంతో కూడుకున్న పనిగా మారింది. హెచ్-1బీ అంటే ఒకప్పుడు గర్వంగా చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు అది ఒక భయానక నిరీక్షణగా మారిపోయింది. కేవలం ఈ యువతి మాత్రమే కాదు.. ఇలాంటి అనిశ్చితిలో వందలాది మంది భారతీయ ఐటీ నిపుణులు కొట్టుమిట్టాడుతున్నారు. విదేశీ కల తీరక, స్వదేశంలో ప్రశాంతత లేక 'హెచ్-1బీ' బాధితులుగా మిగిలిపోతున్నారు.

## విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

మొదటిపేజీ తరువాయి

ఈ పరిస్థితికి భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని హోం మంత్రి అనిత తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి తమ జేబులు నింపుకున్నారని, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.రైతులు, వినియోగదారులకు లబ్ధిఅక్వా రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జగన్ పాలనలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేయడమే లక్ష్యమని అన్నారు.రెన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యంరాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన విద్యుత్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేం దుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.రెవెన్యూ శాఖ ప్రక్షాళననేడు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఎవరి బొమ్మలు వేసుకున్నారో ప్రజలకు తెలుసునని, సమాధి రాళ్లపై కూడా బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసిందని, 2026 సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా భావించవచ్చని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పులపాలు చేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశాడు. కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారు.

బాధ్యతాయుత పాలన, చారిత్రాత్మక నిర్ణయాలు

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వేల కోట్లు విలువైన ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించింది. 2019–2024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఈఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం, ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితం. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గాయి.

రైతులకు, వినియోగదారులకు నేరుగా లాభం

జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50కు తగ్గించడం కీలక నిర్ణయం. గత ప్రభుత్వంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఇప్పుడు రూ.4.70కు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ను కొనుగోలు చేస్తూ, రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తోంది. సోలార్ పవర్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సోలార్ పవర్ ప్రోత్సాహానికి ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్రం ఇస్తున్న సబ్సిడీపై అదనంగా రూ.20 వేల అధిక సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందిని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, ఐదుగురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్

ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు.విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు.ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు.ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ ఎత్తిపోతలను ఆపాడో చంద్రబాబు చెప్పాలి

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం:

నా మాటను మన్నించి ఏపీ సీఎం చంద్రబాబు రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేశాడని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు చూస్తే.. రాయలసీమకు చంద్రబాబు చేసిన మరో ద్రోహం బయటపడిందని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే చంద్రబాబు ఆఖరి ముసుగు కూడా తొలగిపోయిందని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో మాజీ మంత్రి సాకె శైలజానాథ్ అనంతపురం నుంచి మీడియాకు ఒక వీడియో రిలీజ్ చేశారు. అందులో చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుమ్మక్కు రాజకీయాలపై ఫైర్ అయ్యారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపడం రాయలసీమకు మరణ శాసనమేనని ఆయన మండిపడ్డారు. కావాలంటే నిజనిర్ధారణ కమిటీ వేసుకోండని అంత ధైర్యంగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు చూస్తే చంద్రబాబు తీరుపై అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఏ వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించి రాయలసీమ ప్రజల భవిష్యత్తును పణంగా పెట్టాడో చంద్రబాబు స్పష్టం చేయాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. కేసుల గురించి కాకుండా రేవంత్ రెడ్డితో కుమ్మక్కు కావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా రాయలసీమ ప్రాంత మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుకి అల్టిమేటం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టను తక్షణం ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని లేదంటే వారిని ప్రజల్లో తిరగనివ్వమని సాకె శైలజానాథ్ హెచ్చరించారు. రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేస్తే ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీనే లేకుండా చేస్తామని తీవ్రంగా స్పందించారు. రాయలసీమకు నష్టం జరిగే ఏ చర్యలను వైయస్సార్‌సీపీ సహించదని శైలజానాథ్ స్పష్టం చేశారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## అవయవాల దాన జీవన్మృతుల కుటుంబ త్యాగాలు స్ఫూర్తిదాయకం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

అవయవాలను దానంచేసిన జీవన్మృతుల కుటుంబాల త్యాగాన్ని గుర్తిస్తూ లక్ష రూపాయల చొప్పున అందచేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల బాధిత కుటుంబాలకు కాస్తైనా సాంత్వన చేకూరడమే కాకుండా అవయవ దానాలను మరింత ప్రోత్సహించినట్లవుతుందని వెల్లడించారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ తరపున ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు ఇప్పటికే మంత్రి సత్యకుమార్ చూపిన చొరవతో ప్రభుత్వ లాంఛనాలతో దాతల దహన సంస్కారాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం 8.8.2024వ జారీచేసిన జీఓ 95 అనుసరించి స్థానిక జిల్లా కలెక్టర్ జాయింటు కలెక్టర్, డీఆర్ఓ ఇతర సీనియర్ అధికారుల్లో ఒకరు దాత దహన సంస్కార కార్యక్రమానికి హాజరవుతున్నారు. అంతేకా కుండా జీవన్ దాన్ తరపున రూ 10వేలు నగదు ఆర్థిక సాయాన్ని దాత కుటుంబానికి అందచేస్తున్నారు.

గతంలో ఎన్నడూలేని విధంగా 93 మంది నుంచి 301 అవయవాల సేకరణ

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం అవయవదానాలు పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూలేనివిధంగా కిందటెడు (2025) జనవరి నుంచి డిసెంబరు వరకు 93 మంది జీవన్మృతుల ద్వారా సేకరించిన అవయవాలను 301 మందికి అమర్చారు. తద్వారా వీరికి పునర్జన్మ లభించినట్లయింది. 2015లో 28 మంది మృతుల నుంచి సేకరించిన 91 అవయవాలను ఇతరులకు అమర్చారు. 2020లో ఇద్దరి నుంచి అవయవాలు, 2021లో 16 మంది నుంచి 67 చొప్పున సేకరించిన అవయవాలను అవసరమైన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు.2022 లో 26 మంది నుంచి 86, 2023లో 41 మంది నుంచి 126, 2024లో 66 మంది నుంచి సేకరించిన 210 అవయవాలను తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి అమర్చారు.

ఆ ఔదార్యం ఇతరులకు స్ఫూర్తి

పుట్టెడు దుఃఖంలోనూ బాధిత కుటుంబాల వారు కనబరుస్తున్న ఔదార్యం ఇతరులకు స్ఫూర్తినిస్తోంది. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి, అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలోనే మంత్రి సత్యకుమార్ రూ లక్ష నగదు సాయాన్ని బాధిత కుటుంబాల వారికి అందచేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దాతల కుటుంబాల ఆర్థిక నేపథ్యాన్ని అనుసరించి ఒకరికి ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తే కూడా బాగుంటుందని మంత్రి అభిప్రాయపడుతున్నారు.

యువకుల ఆదర్శం!

2020 నుంచి ఇప్పటి వరకు 244 మంది అవయవాలను దానంచేస్తే వీరిలో 69 మంది 30 ఏళ్లలోపు వారు ఉన్నారు. పదేళ్లలోపు వారు ఒకరు, 20 ఏళ్లలోపు వారు 21, 30 ఏళ్లలోపు వారు 47 మంది చొప్పున ఉన్నారు. అలాగే 40 ఏళ్లలోపు 40 మంది, 50 ఏళ్లలోపు 40మంది, ఆపై వయసు కలిగిన వారు 99 మంది చొప్పున ఉన్నారు. 244 మందిలో మహిళలు 69 మంది ఉన్నారు.

ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపిన 15 ఏళ్ల బాలుడు

కర్నూలు జిల్లా నన్నూరుకు చెందిన మద్దు కుషల్ వీర సాయికుమార్ (15) ఈనెల 02న జరిగిన ప్రమాదంలో తలలో తీవ్ర రక్తస్రావం జరగటంతో కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాలుడిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆరోగ్యం క్షీణించటం తో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించింది. కుటుంబ సభ్యుల అంగీకారంతో బాలుడి నుంచి నుంచి గుండె, ఊపిరితిత్తులు, లీవర్, కిడ్నీలు స్వీకరించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి గుండెను తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్ హాస్పిటల్ కు, ఒక కిడ్నీ, కర్నూలోని కిమ్స్ ఆస్పత్రికి, మరొక కిడ్నీను నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి, లివర్ ను కర్నూల్లోని కిమ్స్ ఆస్పత్రికి, ఊపిరితిత్తులను పలు ఆసుపత్రులకు కేటాయించారు. దీనిపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ అవయవ దానానికి ముందుకు వచ్చిన బాలుడి కుటుంబ సభ్యుల స్ఫూర్తి ఆదర్శప్రాయమని కొనియాడారు.

అత్యధికంగా కిడ్నీల దానం

మొత్తం అవయవదానాల్లో కిడ్నీల వాటా అత్యధికంగా ఉంది. గత పదేళ్ళలో జీవన్మృతుల నుంచి 703, దాతల నుంచి 3155 కిడ్నీలు సేకరించారు. కిడ్నీల తర్వాత లివర్ మార్పిడి అవయవదానంలో రెండవ స్థానంలో ఉంది జీవన్మృతుల నుండి 316, దాతల నుంచి 50, ఊపిరితిత్తులు 180 మంది నుంచి, గుండె 91 మంది నుంచి సేకరించారు.

## జగన్ వల్లే రాయలసీమ 'లిఫ్ట్' నిలిచిపోయింది..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జగన్ చేసిన తప్పిదాలను తన సొంత నీలి మీడియా ద్వారా కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబును బూచిగా చూపి రాజకీయ ఉనికి చాటుకోవడం తెలంగాణ రాష్ట్ర అధికార, విపక్షాలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. 2020లో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథక నిర్మాణం చేపడుతున్నామని జగన్ ప్రభుత్వం అట్టాహాసంగా ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనపై ఆనాటి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో, కేంద్రంతో పాటు ఎన్జీటీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నాయన్నారు. ఇదే విషయంపై అప్పట్లో మీడియాలోనూ ప్రచురితమైన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇపుడా తప్పిదాన్ని మభ్య పెడుతూ, తెలంగాణ సీఎం పేరుతో ఆయన సొంత మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ రాయలసీమకు జగన్ చేసిన ద్రోహమేనన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పు చేసి కప్పిపెట్టి, తమ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదన్నారు. విషపు రాతలు మానుకోకుంటే, జగన్ కు ప్రజలే మరింత గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రాయలసీమ ద్రోహి జగన్

రాయలసీమ ద్రోహి జగన్ అని, తన రాజకీయ ఉనికి చాటుకోవడం కోసం డ్రామాలు ఆడడం ఆయనకు అలవాటేనని మంత్రి సవిత విమర్శించారు. 2024 ఫిబ్రవరి 26వ తేదీన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కుప్పం నియోజక వర్గానికి హంద్రీ-నీవా కాలువకు జగన్ నీటిని విడుదల చేస్తున్నట్లు ఒక డ్రామా ఆడారన్నారు. సినిమా సెట్టింగ్ మాదిరిగా ఓ గేటు పెట్టి... దాన్ని ఎత్తుతున్నట్లు మీడియా ముందు జగన్ హడావుడి చేశారన్నారు. ఆరోజు సాయంత్రానికి అదంతా ఒట్టి మోసమని తెలిపోయిందన్నారు. ప్రారంభించిన గేటు వెంట చుక్క నీరు కూడా పారలేదన్నారు. ఆ మరుసటి రోజు జేసీబీని తీసుకొచ్చి ఆ గేటును అక్కడి నుంచి తరలించిన విషయాన్ని మీడియాలో కూడా పెద్ద ఎత్తున ప్రచురితమైందన్నారు. డ్రామాల జగన్ రెడ్డి... ప్రాజెక్టుల కోసం మాట్లాడడం సిగ్గు చేటని మంత్రి సవిత విరుచుకుపడ్డదారు. అయిదేళ్లలో జగన్ రాయలసీమలో ఎక్కడైనా ఒక్క పిల్ల కాలువ తవ్వారా? అని ప్రశ్నించారు. కొత్త ప్రాజెక్టులు కట్టకపోగా, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణను కూడా పట్టించుకోలేదన్నారు. అన్నమయ్య డ్యామ్ గేట్ కొట్టుకుపోయి 42 మంది మృతిచెందినా జగన్ పట్టించులేదని మంత్రి సవిత మండిపడ్డారు.

ఏపీ నీటి హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు...

ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ప్రసక్తే లేదని మంత్రి సవిత తేల్చిచెప్పారు. రాయలసీమకు మొదటిసారిగా నీళ్లిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు 2016-17లో గాలేరు-నగరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ నింపి పులివెందుల పైడిపాలెం ప్రాజెక్టుకు లిఫ్ట్ ద్వారా నీరందించిన విషయాన్ని గుర్తు చేశారు. అక్కడి నుంచి సీబీఆర్ ప్రాజెక్టు ద్వారా కడపకు నీరందించామన్నారు. 40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని సీఎం చంద్రబాబు చేసి చూపించారని మంత్రి సవిత కొనియాడారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కుప్పం వరకూ సాగు నీరందించామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత చంద్రబాబుదేని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ప్రజాభూమి

జనరల్ 3

సోమవారం 05 ,జనవరి 2026


## వైద్య ఖర్చులకే మానవతా ఆర్థిక సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పెద్దేవం గ్రామ వాసి, పెరాలిసిస్ పేషెంట్ యండపల్లి చంద్రరావుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు. సంస్థ సభ్యులు తోట రామకృష్ణ మాట్లాడుతూ కష్టాల్లోనూ ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి గారి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతురావు, తోట రామకృష్ణ, సాయన సుబ్బారావు, కొప్పాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మలకపల్లి లో సంక్రాంతి ముగ్గులు సందడి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

సంక్రాంతి వచ్చిందంటే అందరికి గుర్తుకి వచ్చేది ముగ్గులే అని మహిళలకు అత్యంత ఉత్సాహాన్ని ఇచ్చేది ముగ్గులు పోటీ అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పోటీలు ప్రజలను చైతన్య పరుస్తాయని మంత్రి అన్నారు. ఆదివారం





తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం లో మలకపల్లి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మద్దుకురి హై స్కూల్ లో మహిళలకు ముగ్గులు పోటీ లు నిర్వహించారు. మంత్రి పోటీలను ప్రారంభించారు. కన్సోలేషన్ బహుమతులు, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందచేశారు. మంత్రి తో పాటు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరీ, ద్విసభ్య కమిటీ సభ్యులు కంట మని రామకృష్ణ, స్థానిక సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దొంగలు బాబోయ్ దొంగలు..

**పట్టించుకోని పోలీసు వ్యవస్థ..**

**మత్తు పదార్థాలు అమ్మే వారిపైన సేవించే వారి పై కఠిన చర్యలు తీసుకోండి...**

**కాకినాడ నివాసులు విజ్ఞప్తి**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

కాకినాడ పట్టణంలో రాత్రివేళ బయట తిరగాలంటేనే దారుణంగా ఉంది. శుక్రవారం రాత్రి ఒక వీధిలో ఇంటిపై రాళ్లు వేయడం జరిగింది. శనివారం రాత్రి శ్యామ్ ఇన్స్టిట్యూట్ వద్ద విద్యార్థులను వద్దు బానిసలు కాకినాడ పట్టణానికి తయారయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రైతు మార్కెట్ దగ్గర కూడా మత్తు బాబులు విరంగ వేసినా పట్టించుకునే నాధుడు లేదని ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. అలాగే స్థానిక రైల్వే పట్టాలు దాటి చిన్న మార్కెట్ కి వెళ్లే దారిలో ఏకంగా ప్రజలను ఇబ్బందులు పెడుతూ దొంగతనాలు చేస్తున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ వ్యాప్తంగా ఆగతాయిలో పాటు కొంతమంది వ్యక్తులు గంజాయి తాగిన మత్తులో ప్రజలను భయభ్రాంతు గురి చేస్తున్నారు. సాక్షత్తు జిల్లా ఉన్నతాధికారులు పోలీస్ ఉన్నతాధికారులు పెట్రోల్ చేస్తున్న పోలీసులు ఎంతమంది ఉన్నా మత్తు గ్యాంగ్ చేస్తున్న ఆపే నాధుడే లేడా అని ప్రజలు నిందిస్తున్నారు. కాకినాడ పట్టణం ప్రశాంతతకు మారుపేరు అలాంటిది ఇటీవల కాలంలో ఈ పట్టణంలో గంజాయ్ మత్తులో యువత ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రి అయితే చాలు మారుమూల ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, సేవించడాలు ఎక్కువగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక మత్తుబందుతోపాటు నాటు సారా గుట్కాల పేరుతో గంజాయి కూడా చాప కింద నీళ్ల జిల్లా అంతా జరుగుతున్న పోలీస్ మాత్రం చూసి చూడనట్టు వివరించడం అడపాదడపా అక్కడక్కడ దాడులు చేయడంతో చేతులు దుబ్బు ఉంటుంది. రాత్రి 10 దాటిన తర్వాత మారుమూల స్లమ్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తులు సంచారం ఎక్కువగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. పట్టణములో అక్కడక్కడ చోరీలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పోలీసులు వెల్లడిస్తున్నట్టు డోనులే గాని ఉంటే వాటి సహాయంతో నిరంతరం పోలీసు వ్యవస్థ కనుసన్నల్లో వ్యవహరిస్తే ఇటువంటి సంఘటనలు జరగండి అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేద్దాం అంటే దొంగలు పద్ద ఆరు నెలలకు వచ్చినట్లు వారి తీరు కనబడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ రైతు బజార్ దగ్గర ఉన్న ఫ్లేవర్ బ్రిడ్జి దగ్గర రేచర్ల పేట వెళ్లే దారి రైలు పట్టాలు దాటి చిన్న మార్కెట్ కి వెళ్లే దారి లాలో దొంగలు ప్రతినిత్యం తిరుగుతూ అవకాశం చూసి దొంగతనాలు చేస్తున్నారు. అసలు కాకినాడ పట్టణంలో పోలీసు వ్యవస్థ ఉందా ఉంటే ఇన్ని సంగతులు ఎందుకు జరుగుతాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసు ఉన్నదా అధికారులు వెంటనే స్పందించి ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించే ప్రయత్నంలో ఉండాలని ఆకాంక్షస్తున్నారు. ముఖ్యంగా గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి అమ్ముతున్న వారిపై సేవిస్తున్న వారి పై కూడ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి ప్రజావిజేత పురస్కారం.

**మోడరన్ అధినేత జి వి రావు చేతుల మీదుగా ప్రదానం రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ ఫౌండేషన్ తరపున శనివారం ఆరికరేవులలో ప్రజావిజేత పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా జి. వి. రావు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొంతసేవు ఆత్మీయంగా ముచ్చడించుకున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డితో తనకు గల అనుబంధాన్ని రావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి చేసిన అభివృద్ధి పరంపరను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి. వి. రావు అభినందనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ చల్లా శ్రీనివాస్, ఆరికరేవుల సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి, గ్రామ ప్రముఖులు రెడ్డి శ్రీనివాసు, ఇందల వీరబాబు, గంగుమళ్ళ శ్రీనివాస్,కొర్ల వినాయకరావు, బొడ్డు గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సమక్షంలో పార్టీలో చేరిన నీరుకొండ దంపతులు

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీరుకొండ సత్యనారయణ ఆయన సతీమణి ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి బిజెపి పార్టీలో ఆదివారం చేరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్ మాధవ్ విజయవాడ పార్టీ కార్యలయం వద్ద కాకినాడ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నీరుకొండ సత్యనారాయణ, ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన దక్షతకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుండల సాయి కుమార్, గట్టిం వెంకట రమణ,కొల్లా శ్రీనివాస్,అలమండ మధు, బాలాజీ శంకర్ సింగ్ , ఏడుకొండ మురళి మనోహర్ కేలంగి వీరబాబు, కె విజయ థామస్,లు పాల్గొన్నారు

## కాకినాడలో ఘనంగా ప్రపంచ బ్రెయిలీ డే వేడుక

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



217వ లూయిస్ బ్రెయిలీ జన్మ దినాన్ని పురస్కరించుకుని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ బ్రెయిలీ డే వేడుకలు కాకినాడ జేఎన్టీయూ అల్లూమ్ని ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మ, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఏడి ఎ.వై శ్రీనివాసు వివిధ అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ గారి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ జన్మ దినం సందర్భంగా అంధ విభిన్న ప్రతిభావంతులతో కలిసి కేకు కట్ చేశారు. కాకినాడలో విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించు చున్న బ్రెయిలీ ప్రెస్ ద్వారా ముద్రించిన 2026 బ్రెయిలీ లిపి క్యాలెండర్ ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ కళ్ళు కనిపించని వారికి భవిష్యత్తుపై ఆశ కల్పిస్తూ లూయిస్ బ్రెయిలీ జ్ఞాన జ్యోతిని వెలిగించారన్నారు. కేవలం స్పర్శతోనే అక్షరాలను గుర్తు పట్టి అంధులకు ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే విధంగా ఓ భాషను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత లూయిస్ బ్రెయిలీకి దక్కుతుందని బ్రెయిలీ లిపి ద్వారా ఎందరో అంధులు చదువుకుంటున్నారని ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. ప్రపంచానికి లూయి బ్రెయిల్ అందించిన సేవలకు గాను ఐక్యరాజ్యసమితి 2018లో లూయి బ్రెయిన్ జన్మదినాన్ని ప్రపంచ బ్రెయిలీ డే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులు స్వతంత్రంగా చదవడం, రాయడం, నేర్చుకోవడం, పని చేయడం సాధ్యమవుతుందని, ఇది వారి మానవ హక్కుల సాధనకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రపంచ బ్రెయిలీ డే పురస్కరించుకుని అంధ విద్యార్థులకు ఈ నెల 2న నిర్వహించిన వివిధ రకాల పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ విజేతలకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ ఎమ్మెల్సీల చేతుల మీదుగా ప్రధానంమీదుగా ప్రధానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంధ ఉద్యోగులకు మరియు అంధ సంక్షమ సంఘాల ప్రతినిధులను దుశ్శాలువ, మెమెంటోలతో సత్కరించారు.

## అప్పుల పై జగన్ ముఠా కాకి గోల ఎందుకు...?

**ముఖ్య మంత్రి చంద్రబాబు అంతరిక్షంలో ఉన్న రాష్ట్రం కోసమే తపన...**

**7 లక్షల కోట్ల అప్పులపై గత వైసీపీ ప్రభుత్వం బహిర్గతం చేయాలి...?**

**కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**



ముఖ్య మంత్రి చంద్రబాబు అంతరిక్షంలో ఉన్నా సరే రాష్ట్ర ప్రజల యోగ క్షమాల కోసమే నిరంతరం ఆలోచన చేస్తారని గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల నుండి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలనే ఆయనకు ఆలోచన ఉంటుందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. కాకినాడ నగరంలోని శశికాంత్ నగర్లో నవీన్ అతిధి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఇటీవల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారని ఆ విమర్శల్లో భాగంగా గత 18 నెలల ప్రభుత్వ పరిపాలనలో రెండు లక్షల 35 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసిందని ఆరోపించారన్నారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని విడిచి విదేశాలకు పారిపోయారని తప్పుడు ఆరోపణలు చేస్తూ తమ ఉనికిని కాపాడు కోవడానికి చేస్తున్న ఆరోపణల పై విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాం లో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని, వాటిని ఏ అభివృద్ధి కోసం ఖర్చు చేశారో వివరించాల్సిన బాధ్యత మాజీ మంత్రిగా కన్నబాబుపై ఉందన్నారు. అన్ని లక్షల కోట్ల రూపాయలు రుణాలు తెచ్చిన రాష్ట్రం ఒక శాతం కూడా అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. పోలవరం కానీ, రాష్ట్ర రాజధాని అమరావతి కానీ ఒక శాతం అభివృద్ధి చెందలేదని ఈ సందర్భంగా ఆయన కన్నబాబుని ప్రశ్నించారు. ఇటువంటి తప్పుడు ఆరోపణల కారణంగానే 151 సీట్లు నుండి11 సీట్లకు పడిపోయినా ఆ వైసీపీలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. ఆ గెలిచిన 11 మందిలో ఒక్కరు కూడా ఇప్పటివరకు అసెంబ్లీకి హాజరు కాకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టడం ఒక అదృష్టంగా భావించాలని, అటువంటిది అసెంబ్లీకి హాజరు కాకుండా బయట నుండి తప్పుడు ఆరోపణలు చేయడమే కర్తవ్యంగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. జగనన్న కాలనీల పేరుతో లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేశారని, ఆ స్థలాల మేరక పేరుతో ఉపాధి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సెంటు పట్టా పేరుతో 7వేల కోట్లు తినేసారని అలాగే మద్యం తాకట్టు పెట్టి మూడు వేల కోట్లు అప్పుచేసి వాటిని కూడా కూడా తినేసారని జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ గత 11 సంవత్సరాలుగా బెయిలుపై తిరుగుతూ అబద్దాలనే ఆయుధంగా వాడుకుంటున్నారని, వాటి పర్యవసానం గత ఎన్నికలలో ప్రజలు గుణపాఠం నేర్పినప్పటికీ బుద్ధి రాలేదని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల కుప్పగా మారిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధితో వికాసానికి దోహదం చేస్తుందని రాజశేఖర్ అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు తూము కుమార్, కలిదిండి సుబ్బరాజు, కోర్పు సాయి తేజ, తిరగటి పండు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సార్ ట్రైం పాఠశాల ప్రిన్సిపాల్ దందా..



**విద్యార్థులు తల్లిదండ్రులు కట్టిన 14 లక్షల రూపాయలు ఫీజులు స్వాహా.**

**పరార్ లో ప్రిన్సిపాల్**

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**

కాకినాడ రూరల్ ఉన్నా ఎస్ ఆర్ ట్రైమ్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ చందా వెంకట నారాయణ ఫీజుల దోపిడి చేశారని విద్యార్థులు తల్లిదండ్రు ఆరోపించారు. బ్రాంచ్ పెట్టిన దగ్గర నుండి పనిచేస్తున్న ఈ ప్రిన్సిపాల్ సుమారు 14 లక్షలు స్వాహా చేశారని ఫీజుల విషయంలో జరిగిన అన్యాయం పై తల్లితండ్రులు స్కూలు వద్ద ధర్నాచేశారు. ఎస్ ఆర్ స ల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించిన ఫీజులు రసీదులు ఇవ్వకపోవడం అలాగే ఫోన్ ఫెలు చేయించుకొని యాజమాన్యానికి అకౌంట్లో చూపించక పోవడం తో తల్లీ తండ్రులు ఆందోళన చెందుతూ స్కూలు ఎదుట బైఠాయించారు .తమ పిల్లల భవిష్యత్తుపై ప్రైవేట్ స్కూళ్ల లో జరుగుతున్న నిర్లక్ష్య ధోరణి పై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి యాజమాన్యాలకి సూచనలు ఇస్తూ తల్లితండ్రులకు భరోసేవ్వాలని వారు విజ్ఞప్తి చేసారు.

## ధ్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగంలో లక్ష పుష్పార్చన

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్ళపూడి మండల కేంద్రం శ్రీ ఉమామహేశ్వ స్వామి ఆలయంలో బ్రహ్మశ్రీ జంధ్యాల గంగాధర్ శర్మ ఆధ్వర్యంలో మహా వైభవంగా జరుగుచున్న ధ్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగంలో ఆదివారం లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ పుష్పార్చన పాల్గొని మహా దేవునికి పుష్పఅలంకరణ చేశారు. సోమవారం ఉదయం యాగంలో పూజలందుకున్న ధ్వాదశ లింగాలను భారీ ఊరేగింపుగా గోదావరిలో నిమజ్జన చేస్తారని, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నసమారాధన జరుగుతోందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అర్చకులు అశ్వని కుమార్ తెలిపారు.అలమండ మధు, బాలాజీ శంకర్ సింగ్ , ఏడుకొండ మురళి మనోహర్ కేలంగి వీరబాబు, కె విజయ థామస్,లు పాల్గొన్నారు

## రాణా ప్రతాప్ బస్తీ కొంకాపల్లి జే ఎన్ ఎం పి ఎల్ హైస్కూల్లో హిందూ సమ్మేళనం

**ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రాణా ప్రతాప్ బస్తీ కొంకాపల్లి జే ఎన్ ఎం పి ఎల్ హైస్కూల్లో హిందూ సమ్మేళనంకు విశిష్ట అతిథిగా దివ్యానంద సరస్వతి స్వామీజీ వారు గీతా ఆశ్రమం కాకినాడ నుండి విచ్చేశారు దివ్యానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం అటువంటి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభించబడినది సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషిని మన సఫల కార్యాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుంటూ భవిష్యత్ సాధన మార్గాన్ని దర్శిస్తూ ఈ మహాకార్యములో హిందూ బంధువులందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది కులాలు ప్రాంతాలు వృత్తులు పార్టీలు వేరైనా మనమంతా హిందువులం అనే భావన కలిగి జీవించినప్పుడే మన దేశాన్ని ధర్మాన్ని ఆలయాలను ఆడబిడ్డలను మనం కాపాడుకోగలం అని చెప్పడం జరిగింది ముఖ్య వక్త : కోటమర్తి చక్రధారి మరియు ఇరగవరపు పద్మావతి నిర్వహణ సమితి పనసా బుజ్జి,చిక్కాల రాంబాబు, గొలకోటి కాంబాబు, తిక్క సత్యవాణి, అధ్యక్షులు చిక్కాల గణేష్ మరియు గంధం పల్లంరాజు, అధ్యక్షులు వెన్న శ్రీహరి, ఉపాధ్యక్షులు కంచిపల్లి అబ్బులు మరియు బొర్రా ఈశ్వరరావు, కార్యదర్శి పులిమే రాజా, సహ కార్యదర్శులు సుధా గణపతి మరియు దొంగ శ్రీను, కోశాధికారి దొంగ విజయ్ కుమార్, నిర్వహణ సమితి సభ్యులు దూరం బుజ్జి, చిక్కాల చిన్న, యుండుగల ఆనంద్, గుమ్మల్ల శ్రీను, తూము రామ కృష్ణ, పనసా అబ్బులు, కురసాల వీరబాబు, కాసరి రామకృష్ణ, చవటపల్లి రాంబాబు, రంకిరెడ్డి సత్తిబాబు, బొర్రా బుజ్జి, కైరం రమేష్, ఈతకోట నాగరాజు, తోట సత్తిబాబు, తిక్కా సరస్వతి, ఆకుల నారాయణరావు, నుటుకుర్తి రామ్ లక్ష్మణ్, లింగోలు సత్తిరాజు, మేడిద రమేష్, నుటుకుర్తి చంటి, దొంగ స్వామి, పేరూరి విజయలక్ష్మి, చవ్వాకుల చిన్న, గంటి శాస్త్రి, రేలగంటి కుమార్ గౌడ్, వరదా సత్యనారాయణ, కానిపూడి రమేష్, చొల్లంగి శ్రీను, చిక్కాల సతీష్, తిక్కా ప్రసాద్, కంచిపల్లి రాము, కురసాల బద్దాజీ, గంట్రోతు గంగయ్య, తాతా రవి, కలిగినీడి సుబ్బయ్య, రంకిరెడ్డి రాముడు, కలిగినీడి తాతాలు, బండారు తాతాజీ, నాలం సత్తిబాబు, మద్దిమ్ శెట్టి జాను, గుండమోగుల బాలు, నల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రాంత సమావేశం.



**ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం**

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అన్నవరం లొ ప్రాంత సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలు రెండవ తారీఖు నుంచి నాలుగవ తారీఖు వరకు మూడు రోజుల పాటు విజయవంతంగా కొనసాగాయి. ఈ సమావేశాల ఆఖరి రోజున బిజెపి కాకినాడ జిల్లా పూర్వాధ్యక్షుడు చిలుకూరు రామకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ హాజరైన ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల సందర్భంగా జ్ఞాపిక (మెమొంటో)ను అందజేశారు ఆత్మీయతను, ఐక్యతను చాటి చెప్పారు.

## ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**

ఏలేశ్వరం ఉప మండలాలకు ఘనంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం ఆర్ ఎస్ ఎస్ నాయకులు, బి జె పి నాయకులు



ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా బోనుమంతి శ్రీను , ముఖ్య అతిథిగా యోగి సిద్ధి రామయ్య స్వామిజి వారి ప్రధాన కర్త గౌరవ మోహన్ కృష్ణ గోదావరి విభాగ్ సహకార్యవాహ విశిష్ట అతిథి గా సమరసత సేవ ఫౌండేషన్ అధినేత చిలుకూరి రామ్ కుమార్ ఖండ్ కార్యవాహ ఏనుగు సుబ్రహ్మణ్యం , మజ్జి నాగ జగదీష్, రాఘవరావు ప్రధానాచార్య శిష్యుమందిర్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడమైనది .ఈ యొక్క కార్యక్రమంలో కార్య నిర్వహణ ఉపాధ్యక్షులుగా పైలా బోసు, ఉమ్మిడి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులుగా గరిక నాగు, పైలా అయ్యప్ప బాధ్యత వహించియున్నారు . ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి హిందూయిజం కాపాడుకోవడానికి ప్రతి హిందువు కూడా తన వంతు సహకారం అందించాలని ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాలు కంప్లీట్ అయిన సందర్భంగా స్వామిజి పిలుపునివ్వడం జరిగింది. అలాగే మిగిలిన అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి హిందూ ధర్మాన్ని కాపాడుకొని, హిందూయిజం ను చాటిచెప్పలి అని భక్తులకు ప్రసంగించారు . ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సంఘ నాయకులు ముక్కు సుబ్రహ్మణ్యం యాళ్ళపు సూర్య నారాయణ ప్రముఖులను సన్మానించి హిందూ ధర్మాన్ని కాపాడాలని ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో రెడ్డి లోవరాజు రెడ్డి వరలక్ష్మి, గొల్లపూడి గణేష్ , రామకృష్ణ , పెద్దనాపల్లి మురళి పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

**జనవరి 5న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జనవరి 05న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జనవరి 5 తేది న, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు. పీ జీ ఆర్ ఎస్ కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవ్వాలని తెలిపారు. జిల్లా వాసులు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు.

## నెలటూరికి శ్రద్ధాంజలి ఘటించిన శాసనసభ్యులు బాలరాజు

**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి నేలటూరి సత్యనారాయ ఇటీవలే మరణించడం తో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం స్వయం గా వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు.వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,కోలా మధు, చామన శేఖర్, నరేంద్ర పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్పర్సన్

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షనిగా ఎన్నికైన శ్రీధరాజుకి, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపాలకృష్ణకి, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన 14 మందికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షమం, హక్కుల పరిరక్షణతో పాటు పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని పంచాయతీ రాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం చురుకుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆకాంక్షంచారు.నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి ఉద్యోగుల గౌరవం, అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచిస్తూ ఆమె తన శుభాకాంక్షలను పునరుద్ఘాటించారు.

## ఎర్రగుంటపల్లి లో ఏదేచ్ఛగా నాటు సారా అమ్మకాలు

**ప్రజాభూమి ప్రతినిధి చింతలపూడి**



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఌ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు. కె.వి.ఎన్.ప్రభు కుమార్ ,డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఌ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలం యర్రగుంటపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా చేను పోతురాజు అను వ్యక్తి వద్ద నుండి (2) లీటరు నాటు సారాయి స్వాధీన పరచుకొని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసినారు. చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామం లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా దలాదూళి శ్రీనివాస్ అను వ్యక్తి వద్ద నుండి (05) మద్యం సీసాలు స్వాదినపరచుకుని అతని పై కేసు నమోదు చేయడమైనదని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు. చింతలపూడి మండలంలోని పలు బ్రాందీ షాపులలో తనిఖీ నిర్వహించి నిర్వాహకులకు తగు సూచనలు జారీ చేసినారు ఈ దాడులలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్. ఐ. జె. జగ్గారావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకలిలేని ప్రపంచం లక్ష్యంగా లయన్స్ సేవాయజ్ఞం ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి**




అన్ని దానములకన్నా అన్నదానం గొప్పదని, ఆకలి లేని ప్రపంచం కోసం లయన్స్ ఇంటర్నేషనల్ నిరంతరం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ మరియు లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ అన్నారు. మండలంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ పారడైజ్ చిల్డ్రన్స్ హెూం వద్ద లయన్స్ సేవాయజ్ఞంలో భాగంగా "రిలీవ్ హంగర్ ఉ ఆకలి లేని ప్రపంచం కోసం ప్రయాణం" వారోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లడారు. ఈ సందర్భంగా ఆకలి తీర్చే సేవా కార్యక్రమ రూపకర్త మరియు మాజీ లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ డిస్ట్రిక్ట్ 316డి గవర్నర్ లయన్ అన్నపురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఎన్వీవీఎస్వీ ప్రసాద్, చిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, మద్దినేని చక్రధర్, బి. సునీల్కుమార్, బి.ఈ.సిహెచ్.బి. ప్రసాద్, బి. లక్ష్మ సరోజిని, డా. పిఎస్ఎన్ మూర్తి, జీవి మనోహర్, ఫీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్యప్రసాద్, సిఈవో కూరపాటి అజయ్కుమార్, హీల్ ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

**భూ రికార్డుల డిజిటలైజేషన్తో ప్రజల హక్కులకు రక్షణ ం మంత్రి పార్థసారధి**

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



మీ భూమి ం మీ హక్కు కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను నూజివీడు మండలం మర్రి బంధం గ్రామంలో ఆదివారం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు ఐపిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ రికార్డులను ఎవరూ మార్పు చేయలేని విధంగా ఆధునిక సాంకేతికతతో డిజిటలైజేషన్ చేపడుతున్నామని, ప్రజల హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో జరిగిన లోపాల కారణంగా 22ఌ వంటి భూ సమస్యలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజముద్ర ఉండటం ప్రజల నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్, అధికారులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు మరింత తగ్గించే దిశగా మంత్రి పార్థసారధి

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించే చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తున్నదని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై ట్రూ అప్ పేరుతో పడిన రూ.4,789 కోట్ల భారాన్ని తగ్గించి, యూనిట్కు 13 పైసలు తగ్గించామని వివరించారు. సోలార్ఉవిండ్ వంటి పునర్వినియోగ శక్తి రంగాల్లో తక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు కుదురుస్తున్నామని, ముఖ్యమ నారా చంద్రబాబు నాయకత్వంలో సుపరిపాలన అమలవుతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి భారీ పెట్టుబడులు రాబడుతూ పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. సూర్యఘర్ యోజన కింద పేదలకు సోలార్ యూనిట్లు, ఎస్సీ/ఎస్టీలకు శత శాతం సబ్సిడీ అందజేస్తున్నామని, రైతులకు కూడా ప్రోత్సాహం ఇచ్చే ప్రణాళికలు అమలులో ఉన్నాయని మంత్రి తెలిపారు.

## హిందూ ధర్మ సంస్కృతికి దేవాలయాలు కేంద్ర బిందువుగా మారాలి

**ఆర్ఎస్ఎస్ ప్రముఖు– వేదుల జనార్ధన్**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**




హిందూ ధర్మ, సంస్కృతి పరిరక్షణకు... దేవాలయాలు కేం ద్ర బిందువుగా మారాలని.... దళిత, గిరిజన వాడలలో.... హిందూ దేవాలయాల నిర్మాణానికి... సమరసత సేవా ఫౌండేషన్ ( ఎస్ ఎస్ ఎఫ్ ) కృషి చేస్తున్నదని, మత మార్పిడిలకు, దుష్ప్రచారాలకు వ్యతిరేకంగా, హిందువులు సంఘటితం కావాలనీ ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. సత్సంగాలు, భజనలు ద్వారా... ధార్మిక చైతన్యానికి.. ఎస్ఎస్ఎఫ్ శ్రమిస్తున్నదని అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని రామన్నపాలెం రామాలయం నందు.. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ జాగరణ ప్రచారఖ్ బొంతు రామకృష్ణ అధ్యక్షతన ధార్మిక కార్యక్రమం నిర్వహించారు. దళితవాడలలో దైవభక్తి, హిందూ ధర్మ జీవన విధానాన్ని... ప్రచారానికి, ప్రజల్లో అవగాహనకు... ఎస్ఎస్ఎఫ్ పనిచేస్తున్నదని బొంతు రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో.. జంగారెడ్డిగూడెం డివిజన్ ధర్మ ప్రచారఖ్ మంగళగిరి సతీష్, తెల్లం వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎఫ్ మహిళా ప్రముఖు మిర్తి సత్యావతి, ముత్త బోయిన వెంకటరమణయ్య, బుద్ధుల వెంకటేశ్వరరావు, బుడిపే టి శంకరయ్య, పసుపులేటి కృష్ణమోహన్, రేపాక గోపాలం, జువ్వ పోసి బాబు, కోడి మహేష్... తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి రోడ్డు కి తాత్కాలిక మరమ్మత్తులు ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట**



చింతలపూడి శాసనసభ్యులు ఆదేశాలతో కామవరపుకోట చింతలపూడి రోడ్డు రిపేర్ పనులు 6 కమ్ సొంత నిధులతో చేపిస్తున్న తెలుగుదేశం పార్టీ కామవరపుకోట టౌన్ పార్టీ అధ్యక్షులు కోనేరు మోహన్ కృష్ణ. పనులు ప్రారంభోత్సవంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూతి రాటాలు,మాజీ ఉప సర్పంచ్ నెక్కలపు సూర్యన్నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ డాన్ బొబ్బిలి, చింతపల్లి రత్నాసురేష్ (నాగు )కామవరపుకోట టౌన్ జనరల్ శక్రటరీ బిరుదుగడ్డ రాజేష్, మల్లెల్లి కాంతారావు,గోధుమ మధు, నాన్న హరీష్చంద్ర, నిమ్మల సత్యన్నారాయణ, నోముల మల్లేశ్వర్రావు, అబ్బురి వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఉనికిని ప్రశ్నార్ధకం చేసిన వారికే పదవులా..?

**గళమెత్తిన టిడిపి కార్యకర్తలు.**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



పార్టీ ఉనికిని ప్రశ్నార్ధకం చేసిన వారికే తిరిగి పదవులు కట్టబెడతారా అంటూ తెలుగు తమ్ముళ్లు కార్యకర్తల సమావేశంలో నిరసన గళం విప్పారు. బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెంలో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు ఆలపాటి దుర్గారావు నివాసంలో ఆదివారం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు, నేతలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షని ఎంపికపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ గత 15 సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి పార్టీని మండలంలో పూర్తిగా బలహీన పరిచారని, ఏ అంశంలోనూ పార్టీని బలపరచలేకపోయారని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన సార్వత్రిక, స్థానిక ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీయే ఆధిపత్యం చెలాయించేటట్లుగా పార్టీని దిగజారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని అభివృద్ధి పరిచే దిశగా అధ్యక్షుడు పార్టీ సమావేశాలు నిర్వహించకుండా, కార్యకర్తలను ఉత్తేజ పరిచే చర్యలు తీసుకోకుండా పార్టీని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కార్యకర్తల సమస్యలు గానీ,ఇబ్బందులను గాని పట్టించుకోకుండా కార్యకర్తలకు ఎటువంటి సహకారం అందించలేకపోయారని, ఈ క్రమంలో పార్టీ నడిపించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. బుట్టాయగూడెం మండలంలో తెలుగుదేశం పార్టీ ఉనికినే ప్రశ్నార్ధకం చేశారని, పార్టీ తిరిగి అభివృద్ధి పథంలో పయనించడానికి మార్పు తప్పనిసరి అవసరమని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలతో ఏ పార్టీ మనుగడ సాధించలేదని, క్షత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు, నేతల నిర్ణయాలు పార్టీ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. మండలంలోని పార్టీ పరిస్థితిపై జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పార్టీ అధిష్టానాలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ కమిటీల మాజీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నేతలు హాజరయ్యారు.

## సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

**ప్రజా భూమి ప్రతినిధి,ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మనరసింహ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 20వ పాశురం సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మముహూర్తంలో సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో నిత్య హెూమం, తిరుప్పావై పారాయణం, అష్టోత్తర నామావళి వంటి శాస్త్రోక్త క్రతువులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా జరిగాయి. అనంతరం స్వామివారికి నీరాజన, మంత్రపుష్పార్చన నిర్వహించి తీర్థప్రసాద వినియోగం జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. సాయి తెలిపారు.సాయంత్రం విజయవాడ ముత్యాలంపాడు సాయిబాబా ఆలయానికి చెందిన విష్ణ సహస్రనామ పారాయణ మండలి



సభ్యులు సుమారు 350 మంది భక్తులతో కలిసి మూడు సార్లు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. మండలి ఫౌండర్ ఌ కన్వీనర్ మందలపర్తి సత్య శ్రీహరి మాట్లాడుతూధనుర్మాస భక్తి సేవాకార్యక్రమాల్లో భాగంగా ముందుగా నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు వద్ద గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆగిరిపల్లికి చేరి లక్ష్మనరసింహ స్వామివారి సన్నిధిలో సామూహిక పారాయణం గావించామని పేర్కొన్నారు.స్వామివారి అనుగ్రహంతో సర్వలోకక్షమం చేకూరాలని భక్తులు ప్రార్థించారు.

## టిడిపి మండల అధ్యక్షడుగా ములిశెట్టి నాగు

**ప్రజాభూమి కుకునూరు**



కుక్కునూరు మండల టిడిపి అధ్యక్షడిగా ములిశెట్టి నాగేశ్వరరావును అధిష్టానం నియమించింది గత కొంతకాలంగా టిడిపి అధ్యక్షడు పదవిపై అనివార్య కారణాలతో సందిగ్ధత నెలకొన్నప్పటికీ ఎట్టకేలకు అధిష్టానం ఆదివారనాడు టిడిపి మండల అధ్యక్షడుగా మరొకసారి ములిశెట్టి నాగేశ్వరావుని నియమించింది మరోసారి తనను మండల పార్టీ అధ్యక్షడిగా నియమించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు కూటమి నాయకులను కలుపుకొని ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు మరోసారి టిడిపి మండల అధ్యక్ష పదవి రావడంతో మండలంలో కూటమి నాయకులు నాగును కలిసి ప్రత్యేక హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీల పోరాట ధైర్యం జైపాల్ సింగ్ ముండా

**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



ఆదివాసీలకు పోరాట స్ఫూర్తి, ధైర్యం జైపాల్ సింగ్ ముండా అని పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు అన్నారు. కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆదివాసీ జాతిపిత జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జైపాల్ సింగ్ ముండా జీవితం, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జైపాల్ సింగ్ ముండా గిరిజన సమాజానికి ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం పోరాడే ధైర్యాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గిరిజనుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించి వారి హక్కుల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప నాయకుడిగా గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా ఆదివాసీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, నివాసం వంటి రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వివరించారు. పోలవరం నియోజకవర్గంలో గిరిజన గ్రామాల అభివృద్ధికి రహదారులు, త్రాగునీటి సౌకర్యాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఐటిడిఏ ద్వారా అమలు అవుతున్న పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ జైపాల్ సింగ్ ముండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం నాగ కృష్ణ, మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాముల నాయక్, జిసిసి డైరెక్టర్ కన్నపరాజు, ప్రొఫెసర్ కుంజా నాగేశ్వరరావు, జేఏసీ సలహాదారులు జలగం రాంబాబు, సరియం నాగేశ్వరరావు, గంగరాజు, కాకి మధు, మడకం వెంకటేశ్వరరావు, సోడెం రాజు,కుంజా రమేష్,సున్నం శ్రీరాములు,కురసం రాంబాబు, ఎంఈవో సురేష్,ధనలక్ష్మ , గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## జోడాల వాట్సప్ మిత్రబృందం సాయానికి హేట్సాప్

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



జోడల వాట్సాప్ మిత్ర బృందం సాయానికి హ్యాట్సాఫ్ అంటూ ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాస్ జగదీశ్వరి అభినందించారు.గోపాలపురం,తాళ్లపూడి, కొవ్వూరు,పోలవరం మండలాలలో సాయం కోరగానే స్పందించే వ్యక్తులలో జోడాల వెంకట్ ఒకరు.ఆయన చేయడమే కాకుండా వారి కుటుంబం ద్వారా కూడా అనేక మంచి పనులు చేస్తున్నారు. ప్రస్తుతం తన వాట్సప్ ద్వారా ఇప్పటికే పదుల సంఖ్యలో సాయం అందిస్తూ, రక్త దాన మరియు ఆర్థిక సహాయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈయన వాట్సప్ మిత్ర బృందాన్ని ఏర్పాటు చేసుకొని తనదైన శైలి లో సాయం చేస్తూ ఉంటారు. పోలవరం గ్రామం కార్మెల్ పురం నందు అభిమల్ల సత్యనారాయణ,బాపనమ్మ వారి ఇల్లు కాలి సర్వం కోల్పోయిన వారి కుటుంబానికి జోడాల మిత్ర బృందం ఒక బీరువా,మంచం, ఫ్యాన్ ,రైస్ బాగ్ అందించారు. వారి మిత్రులు వెంకట్రావు,డాక్టర్అన్నపూర్ణ, వ్యవసాయ సహాయకులు సురేష్, ఏపీఎన్జీవో నాయకుడు కుమార్,రవి శంకర్,రాధాకృష్ణ,రామలక్ష్మ రామకృష్ణ ,మనిధర్ ఆదిలక్ష్మ,మద్దాలి హనుమంతరావు హరీష్,రామ్మోహన్యమున, వారణాశిరవికృష్ణ ఇలా అందరూ వేసిన అమౌంట్ తో వస్తువులు కొని క్షతగాత్ర కుటుంబానికి అందించినట్లు జోడాల వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ నాగరాజు, ట్రస్ట్ సభ్యులు కిషోర్, డాన్,రామ్ తేజ,గౌతం క్షతగాత్ర కుటుంబ సభ్యులు హరేరామ్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## శరణు నినాదాలతో మారుమోగిన లక్ష్మనరసింహ క్షత్రం

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి,**



ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మనరసింహ స్వామివారి క్షత్రం ఆదివారం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. కేరళకు చెందిన మధు నంబూద్రి (తాంత్రి) నేతృత్వంలో అయ్యప్ప మాలాదారుల ఇరుముడి కార్యక్రమం అత్యంత భక్తి భావంతో



ఘనంగా నిర్వహించారు. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగి ఉత్సవ వాతావరణం నెలకొంది. నలభై ఒకరోజుల మండల దీక్ష పూర్తి చేసిన 19 మంది అయ్యప్ప మాలాదారులు గురుస్వాములు దుప్పల నాగమల్లేశ్వరరావు, కావూరి శ్రీనుల మార్గదర్శకంలో సంప్రదాయబద్ధంగా ఇరుముడులు ధరించి ఆలయ ప్రదక్షణలు చేశారు. ఈ సందర్భంగా భక్తుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనంతో భాగ్యంగా భావించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ప్రజాభూమిప్రతినిధి,ఏలూరు జిల్లా**



ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం 5.1.2026 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జనవరి, 5, వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్ ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

ప్రజాభూమి



# జగ్గిరెడ్డి వైఖరితో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీకి గడ్డుకాలం తప్పదా..?

**కులసున్నిత అంశాల్లో జగ్గిరెడ్డి వైఖరి పార్టీకే భారమవుతోందా?.**
**శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వివాదం వైసీపీకి కొత్త తలనొప్పిగా మారిందన్న విశ్లేషణ.**
**కాపుఉదళిత వర్గాల ఆగ్రహం, జగ్గిరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై ప్రశ్నలు.**
**ప్రజాభూమి ప్రతినిధి రావులపాలెం**



అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలో ఇటీవల కాలంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై రాజకీయ వర్గాల్లోనే కాదు, సొంత పార్టీ శ్రేణుల్లోనూ తీవ్ర చర్చ జరుగుతోంది. మేజర్ సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా, సొంత కులానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం ఆయన రాజకీయ మనుగడకే ప్రమాదకరంగా మారుతోందని సీనియర్ రాజకీయ అనుభవజ్ఞులువ్యాఖ్యానిస్తున్నారు.రాజకీయంగా ఎదిగేకొద్దీ సంయమనం అవసరమన్న భావనకు విరుద్ధంగా, ఎవరి ఓట్లతో ఎదిగామో, అదే వర్గాలను దూరం చేసుకుంటే భవిష్యత్తు ఉండదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ జిల్లా అధ్యక్ష పదవిపై జిల్లావ్యాప్తంగా పార్టీలోనూ, రాజకీయ వర్గాల్లోనూ విస్తృత చర్చ నడుస్తోంది. కాపులు, బీసీలు, దళితులు అధికంగా ఉన్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో, మేజర్ కులాల నాయకులను పక్కన పెట్టి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతకే పార్టీ పగ్గాలు అప్పగించడంపై మొదటి నుంచే అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**పాత మచ్చలు ఉ మాయని జ్ఞాపకాలు**

గతంలో ఎన్నికలకు ముందు దళిత యువకులపై నమోదైన కేసుల వ్యవహారం జగ్గిరెడ్డికి మాత్రమే కాకుండా వైసీపీకి కూడా తీవ్ర నష్టం కలిగించిందన్న అభిప్రాయం ఇప్పటికీ రాజకీయ వర్గాల్లో ఉంది. అంబేద్కర్ బొమ్మతో ఉన్న ప్లేట్ల వినియోగాన్ని ప్రశ్నించిన దళిత యువకులపై, రెడ్డి సామాజిక వర్గానికి (తన సొంత సామాజిక వర్గానికి) చెందిన వ్యాపారికి వత్తాసు పలికినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆయన ఆదేశాల మేరకే పోలీసులు దళిత యువకులపై కేసులు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారన్న ఆరోపణలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆ ఘటన తర్వాత దళిత వర్గాలు ఆయనకు పూర్తిగా దూరమయ్యాయన్న భావన ఇప్పటికీ కొనసాగుతోంది.

**ఇప్పుడు కాపు వర్గం కూడా దూరమవుతోందా?**

ఇప్పటికే దళిత వర్గాలతో ఏర్పడిన దూరం మాయం కాకముందే, ఇప్పుడు మరో బలమైన సామాజిక వర్గమైన కాపుల ఆగ్రహాన్ని కూడా జగ్గిరెడ్డి ఎదుర్కొంటున్నారన్న అభిప్రాయం బలపడుతోంది. రావులపాలెంలో ఎన్నో ఏళు ్లగా కాపు వర్గం కలగా భావిస్తున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు విషయంలో జగ్గిరెడ్డి జోక్యం తీవ్ర వివాదానికి దారితీసింది. విగ్రహాన్ని ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయడం చట్టపరంగా సరైంది కాదన్న అభిప్రాయం ఉంటే, దాన్ని చట్టబద్ధంగా వ్యతిరేకించి, అధికారులతో, కాపు సామాజిక వర్గ నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాల్సిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ, అందుకు భిన్నంగా రాత్రికి రాత్రి అక్కడకు వెళ్లి శ్రీకృష్ణదేవరాయల ఫోటోను కింద పడేయడం, హంగామా సృష్టించడం వంటి చర్యలు తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయని కాపు నాయకులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. విగ్రహ దిమ్మపై తాత్కాలికంగా ఉంచిన శ్రీకృష్ణదేవరాయల ఫోటోలను కింద పడేసి తొక్కారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అదే చోట అంబేద్కర్ ఫోటోలు ఉంచడం వల్ల దళితఉకాపు వర్గాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం జరిగిందన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అన్నదమ్ముల్లా మసిలే వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారని కాపు, దళిత నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు.

**దుందుడుకు తీరే వివాదానికి కారణమా?**

మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం, జిల్లా అధ్యక్షుడిగా ఉన్న బాధ్యత ఉన్నప్పటికీ, ఆ క్షణంలో సంయమనం కోల్పోయి వ్యవహరించారన్న అభిప్రాయం సామాన్య ప్రజల్లోనూ వ్యక్తమవుతోంది. ఆయన కామ్‌గా వ్యవహరించి ఉంటే, అధికారులు అప్పటికే విగ్రహ ఏర్పాటుకు అంగీకరించని నేపథ్యంలో ఈ వ్యవహారం అంతటితో ఆగిపోయేదన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, జగ్గిరెడ్డి దుందుడుకుగా వ్యవహరించడం వల్లే కాపు ప్రజల్లో ఆగ్రహం చెలరేగి, అదే ఉత్సాహంతో విగ్రహ ప్రతిష్టను పూర్తిచేసి, "దమ్ముంటే తొలగించండి" అంటూ సవాల్ విసిరే పరిస్థితి వచ్చిందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. మా ఓట్లతో మూడుసార్లు ఎమ్మెల్యే అయిన మీరు, ఒక చిన్న విగ్రహం పెట్టడాన్ని తట్టుకోలేకపోతున్నారా? అని కాపు వర్గం ప్రశ్నిస్తోంది.

**పార్టీకి నష్టం తప్పదా?**

శ్రీకృష్ణదేవరాయలు ఒక కులానికి మాత్రమే చెందిన వ్యక్తి కాకుండా, అందరూ ఆరాధించే మహారాజు అన్న భావన బలంగా ఉంది. అలాంటి వ్యక్తి విగ్రహానికి వ్యతిరేకంగా వ్యవహరించడం, మొత్తం కాపు సామాజిక



వర్గాన్నే కాకుండా సాధారణ ప్రజల మనోభావాలను కూడా గాయపరిచిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే జిల్లా అధ్యక్ష పదవిపై అంతర్గత వ్యతిరేకత ఉన్న వైసీపీలో, ఈ వివాదం పార్టీకి మరింత నష్టం చేస్తుందన్న ఆందోళన సొంత పార్టీ శ్రేణుల నుంచే వినిపిస్తోంది. కాపులు, బీసీలు, దళితులు అధికంగా ఉన్న జిల్లాలో, మేజర్ వర్గాలను దూరం చేసేలా వ్యవహరిస్తే పార్టీ రాజకీయంగా మూల్యం చెల్లించాల్సి వస్తుందన్న హెచ్చరికలు రాజకీయ విశ్లేషకులు చేస్తున్నారు. ఇప్పటికైనా జగ్గిరెడ్డి తన వ్యవహార శైలిలో మార్పు తీసుకువస్తారా? లేక వైసీపీ అధిష్టానం ఈ వివాదంపై దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందా? బలమైన సామాజిక వర్గాలను దూరం కాకుండా పార్టీ భవిష్యత్తును కాపాడుకునే ప్రయత్నం చేస్తుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వివాదంపై జగ్గిరెడ్డి వివరణ

**శ్రీ కృష్ణదేవరాయల వారి కాపు కళ్యాణమండపం వద్ద పెట్టాలి అనుకున్న విగ్రహం అక్కడినుండి యాక్సిడెంట్స్ జరిగే స్థలానికి ఎందుకు మార్చారు.**
**అక్కడ యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు పోతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారులి**
**అంతటి మహనీయుని విగ్రహాలు రాత్రి పూట ప్రతిష్టించాల్సిన అవసరం ఏముంది.**
**నేను విగ్రహం పెట్టే ఆ స్థలానికి మాత్రమే వ్యతిరేకం కానీ ఆ మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి కాదు.**
**అసత్య ప్రచారాన్ని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధం.**
**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**

**ప్రజాభూమి ప్రతినిధి రావులపాలెం**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన విగ్రహ ఏర్పాటు సంఘటనపై స్పందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఆదివారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు వారి చిత్రపటాన్ని అవమానించామని, కాళ్ళ కింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు అసత్య ప్రచారం చేస్తున్నారు. అసత్య ప్రచారంలో ఎటువంటి నిజం లేదని మహనీయుడి చిత్రపటాన్ని అవమానించలేదని ఒకవేళ నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధమని చిర్ల అన్నారు. అంత అర్ధరాత్రి మహనీయుని విగ్రహం ఎంకేఆర్ జంక్షన్ నందు ప్రతిష్టించాల్సిన అవసరం ఏముందని, అందరితో చర్చించి అనుకూలమైన స్థలంలో రోడ్డు ప్రమాదాలు జరగని స్థలంలో విగ్రహాన్ని ప్రతిష్టిస్తే దానికి మా తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. అలాగే నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు వివిధ వర్గాల నుండి సర్ ఆర్థర్ కాటన్, అల్లూరి సీతారామరాజు, జ్యోతిరావు పూలే, అంబేద్కర్, హనుమాన్ విగ్రహాలు పెట్టమని నాకు అభ్యర్థన వచ్చిన అక్కడ తరచూ యాక్సిడెంట్లు జరిగే ప్రాంతం కాబట్టి అప్పుడు తిరస్కరించామని, ఇప్పుడు కూడా అదే మాటపై ఉన్నామని, అది పూర్తిగా యాక్సిడెంట్ జరిగే స్థలమని గతంలో అక్కడ యాక్సిడెంట్ జరిగి ఒకరు ప్రాణాలు కోల్పోయారని, తరచుగా అక్కడ యాక్సిడెంట్ జరుగుతూ ఉన్నాయని అలాగే అదే రోడ్లో నాలుగు కళ్యాణ మండపాలు, స్కూల్లు, హాస్పిటల్ లు ఉండడంవల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆ ఉద్దేశ్య ప్రకారంగానే పంచాయతీ తీర్మానం ఉన్నప్పటికీ విగ్రహం పెట్టకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నా సరే అక్రమంగా అర్ధరాత్రి పూట దిమ్మకట్టి శ్రీకృష్ణదేవరాయలు వారి చిత్రపటాన్ని అక్కడ ప్రతిష్టించడాన్ని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా ప్రతిపక్షంలో ఉండి మేము చేస్తున్న ప్రతి కార్యక్రమానికి, కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తీరుకి మాపై బురద జల్లే కార్యక్రమాన్ని చేస్తున్నారని అన్నారు. ఆ మహనీయుని విగ్రహంపై నాకు వ్యతిరేకతలేదు అది ప్రజలకు ఇబ్బంది కలిగించని చోట, ట్రాఫిక్ సమస్యలు తలెత్తలేని చోట ఏర్పాటు చేస్తే నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని అందించటం అదృష్టం అని ఆయన అన్నారు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి ,

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి ,**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ వన్నెచింతలపూడి గ్రామంలో



క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కు జరిగిన సన్మాన కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, అయితాబత్తుల ఆనందరావు, కిమ్స్ చైర్మన్ చైతన్యరాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ మన ప్రాంతంలో రఘురామ కృష్ణరాజు ను సన్మానించుకోవడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న సమయంలో అప్పటి ఎంపీ గా రఘురామ చేసిన కృషిని గుర్తించారు. ఢిల్లీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రి జగన్ అరాచకాలను ఎండ గట్టారన్నారు. రాష్ట్రం కోసం, ఆంధ్రా ప్రజల కోసం అప్పటి ఎన్డీయే పెద్దల సహకారం కోసం పరితపించేవారని గుర్తు చేశారు. రఘురామ చేసిన కృషిని గుర్తించి డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టినట్లు ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

## రెవెన్యూ క్లినిక్ లు ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక వేదికలు

**జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి**

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



రెవెన్యూ క్లినిక్‌లు అనేవి రాష్ట్రంలో భూమి, రెవెన్యూ సంబం ధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక వేదికలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి తెలిపారు. ఈ వేడుకలు ప్రజల అర్జీలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడానికి రూపొం దించబడ్డాయన్నారు.రెవెన్యూ క్లినిక్‌లు దీర్ఘకాలం వేధిస్తున్న భూసమస్యలు, ఆక్రమణలు, రికార్డుల సవరణలు వంటి అం శాలకు సింగిల్ విండో సొల్యూ షన్‌గా ఈ వేదికలు పనిచే స్తాయన్నారు పార్వతీపురం మన్యం జిల్లాలో విజయవం తమైన మోడల్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తు న్నారన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంట లకు కలెక్ట రేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో నిర్వహిస్తారన్నారు. తహసీల్దార్లు రికార్డులతో హాజరై, అర్జీలు స్వీకరిస్తారన్నారు. భూరికా ర్డులు, అర్జీలకు ట్రాకింగ్ నంబర్, ఫీల్డ్ వెరిఫికేషన్, సెనియర్ అధికారుల సమీక్ష ద్వారా 100% పరిష్కారాలు సాధి స్తున్నాయన్నారు. తదనుగుణంగా ప్రజల సంతృప్తి మెరుగుపడుతోం దన్నారు. దీనిలో భాగంగా రెవిన్యూ సమస్యల పరిష్కా ర వేదికలో కౌంటర్-1 లో కొత్త డి-పట్టా మంజూరు, డి- పట్టా భూమికి ఆన్లైన్ 1-బి మంజూరు, ప్రభుత్వ డి-పట్టా భూముల ఆక్రమణ లు ప్రైవేటు భూముల ఆక్రమణ లు.ఇంటి స్థల పట్టా మంజూరు నిషేధిత భూముల జాబితా (సెక్షన్ 22-ఎ) నుండి తొలగింపు కౌంటర్-2 నందు భూ సేకరణకు సంబంధించిన సమస్యలు. సివిల్ వివాదాలు చారి సమస్యలు అనధికార చేపల చెరువుల నిర్వహణ,ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలుకౌంటర్-3 లోవెబ్ ల్యాండ్ సున్నా విస్తీర్ణం, ఇతర వెబ్ ల్యాండ్ సవరణలు మ్యూటీషన్ సేవలు తప్పు పొరపాటు మ్యూ టేషన్ పై ఫిర్యాదులు,హెచ్ ఓ ఆర్ కు సంబంధించిన సమ స్యలు, సర్వేలో విస్తీర్ణం పెరు గుదల లేదా తగ్గుదలకు సంబంధించిన సమస్యలు, ఆన్లైన్ సబ్ డివిజన్ సమస్యలు కోరిలేషన్ సవరణ ఇతర రీ-సర్వే సం బంధిత సమస్యలు,లంక భూముల సర్వే మరియు లోకలైజేషన్ లంక భూములకు లీజ్ పట్టాల మంజూరు సమ స్యలు పరిష్కరిస్తారని ఆమె తెలిపారు. ఈ యొక్క సేవలను భూ సమస్య లు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## మాజీ మంత్రి డామెట్ల సత్యనారాయణరావు ఆశయ సాధనకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే ఆనందరావు**



**ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మాజీ మంత్రిస్వర్గీయ డా మెట్ల సత్యనారాయణరావు 84వ జయంతి సందర్భంగా నల్లవంతెన వద్ద ఉన్న డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు విగ్రహానికి నివాళులర్పించి అనంతరం కిమ్స్ ఎదురుగా గల డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ఘాట్ నందు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డా.మెట్ల ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలియజేసారు, ఆయన అందరికి ఆదర్శనీయులు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంపీ హరీష్ మాధుర్ , కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు , ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజు, మెట్ల రమణ బాబు , అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి మరియు మెట్ల అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు ముత్యాల

**ప్రజాభూమి ప్రతినిధి: అనకాపల్లి**

వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురైన సీనియర్ పాత్రికేయుడు బండారుపల్లి విజయ్ కుమార్ ప్రస్తుతం ఫ్యూచర్స్ ఇండియా పద్ధతిలో విలేఖరిగా పనిచేస్తున్నాడు ఈయనకు అతి మధుమేహం కారణంగా రెండు కాళ్లకు ఇన్ఫెక్షన్ అయ్యి నడవని స్థితిలో మంచానికి పరిమితమై తీవ్రంగా బాధపడుతున్నాడు. ఇదే విషయమై జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ అనకాపల్లి జిల్లా నాయకులు కలిసి కుమార్ పరిస్థితులను వివరించడంతో ఆయన పెద్ద మనసుతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కారణంగా ఆయనకు యూనియన్ నాయకులు దాడి వెంకట్రావు వై దేవుళ్ల నాయుడు . శిల్పరిశెట్టి మాణిక్యం. అజయ్ ప్రసాద్. పొలమురిశెట్టి సత్యనారాయణ బుద్ధ భూలోక నాయుడు. పద్మ. మహేష్ తదితరులు వెంకటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు.




## ముగ్గురు అక్కచెల్లెల్ల వైద్యుల సక్సెస్‌కు ఘన వేదికగా టి.కె.పి డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్...

**ఆడపిల్లల సాధికారతకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు.....**
**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



సమాజంలో ఆడపిల్లలపై ఉన్న పాతపాళ్ల ఆలోచనలను మార్చాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు అండగా నిలిచిన నాయకరాలిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు కనిపించారు. కాకినాడ రూరల్ పరిధిలో ఏపీ ఎస్పీ కార్యాలయం సమీపంలో



రాయుడుపాలెంఉపిఠాపురం రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన టి.కె.పి డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆమె శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ నగరంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఆధునిక వైద్య కేంద్రాలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా వైద్యులు ముందుకు వచ్చి సేవా రంగంలో పెట్టుబడి పెట్టడం సమాజానికి మంచి సంకేతమని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు.హాస్పిటల్‌ను స్థాపించిన డాక్టర్ నవ్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ భవ్యలు అక్కచెల్లెల్లు కావడం తనను ప్రత్యేకంగా ఆనందింపజేసిందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఆడపిల్లలు చదువులోనూ, వృత్తిలోనూ తక్కువ అన్న భావనను ఈ ముగ్గురు వైద్యులు పూర్తిగా చెరిపివేశారన్నారు. వీరి విజయం ఎంతోమంది తల్లిదండ్రులకు, బాలికలకు మార్గదర్శకమని ఆమె ప్రశంసల వర్షం కురిపించారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు కుటుంబానికే కాదు సమాజానికి కూడా గర్వకారణమవుతారని పేర్కొన్న ఎమ్మెల్సీ, ఈ హాస్పిటల్ ద్వారా కాకినాడ రూరల్ ప్రాంత ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. అలాగే ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన వైద్యుల తల్లిదండ్రులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.సామాజిక మార్పుకు నాయకత్వం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, మహిళల విద్య, వృత్తి స్వాతంత్ర్యానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆడపిల్లల సాధికారత మాటల్లో మాత్రమే కాదు, కార్యరూపంలో కూడా సాధ్యమని, ఈ కార్యక్రమం స్పష్టంగా చూపించింది.టి.కె.పి డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం ఒక వైద్య సేవా కేంద్రం ఆరంభమే కాక, ఆడపిల్లల కలలకు నాయకత్వం అండగా నిలిచిన ఒక స్ఫూర్తిదాయక సందర్భమని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు పేర్కొన్నారు.

## హసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**
**సామూహిక గోపూజా, గోమాత వైభవం.**
**హిందూ భావజాలాన్ని దేశ భక్తిగా మార్చుకోవాలి.**
**ప్రధాన వక్త సత్యనారాయణ.**
**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భరత



నాట్యం,అన్నమయ్య కీర్తనలు,భజన పాటలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో సామూహిక గోపూజ నిర్వహించి,గోమాత వైభవం గురించి వివరించారు. సర్పంచ్, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన జరిగిన హిందూ సమ్మేళనం సభకు ప్రధాన వక్తగా జిల్లా కార్య కారిణి కె.వి.వి. సత్యనారాయణ, ముఖ్య అతిథిగా అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, చోడిశెట్టి వీరభద్రరావు అతిథులుగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ప్రధాన వక్త సత్యనారాయణ మాట్లాడుతూ పంచ పరివర్తన గురించి వివరిస్తూ హిందూ భావ జాలాన్ని దేశ భక్తిగా మార్చుకోవాలని సూచించారు చిన్నారులు చేసిన నృత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మెడిటేషన్ మాస్టర్ యర్రంశెట్టి మంగారత్నం మెడిటేషన్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.విఠల్ మాస్టర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఇంధన సత్యనారాయణ, భలే బాబురావు,బొల్లం సత్తిరాజు, బట్ట శ్రీనువాసు ,ఆర్ ఎస్ ఎస్ ఉండూరు ఉపమండల ప్రజలు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## 54 మందికి రూ.29 లక్షల, 90 వేల 593 రూపాయల చెక్కులు అందజేత

**76 మంది టిడిపి కార్యకర్తలను సత్కరించిన మంత్రి**
**అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి అనిత**
**ప్రజాభూమి ప్రతినిధి.అనకాపల్లి**




నక్కపల్లి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ29 లక్షల, 90 వేల 593 రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం నక్కపల్లిలోని హోం మంత్రి అనిత నివాసం వద్ద నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 76 మంది కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ అడ్డరోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రేపు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ పాయకరావుపేట నియోజకవర్గానికి రానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే రేపు ఉచితంగా 2600 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.



# రహదారుల విస్తరణ అత్యవసరం



**ప్రముఖ న్యాయవాది బి పాల్ సుధాకర్**
**పజా భూమి,కడప సిటీ**

కడప నగరం వేగంగా విస్తరి స్తూ,జనాభా గణనీయంగా పె రుగుతున్న నేపథ్యంలో నగరశీ లోని ప్రధాన రహదారులైనఎన్టీ ఆర్ విగ్రహం నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకు,ఎన్ టి ఆర్ విగ్ర హం నుశీడి పాత రిమ్స్ వరకు,సిఎస్ఐ చర్చి నుండి పాత బ బస్టాండ్ వరకు,జియాన్ కాలే జీ నుండి సన్రైస్ హాస్పటల్ వ రకు ట్రాఫిక్ సమస్యలు రోజు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి అన్నారు.పాత నగర ప్రాంతా ల్లో రోడ్ల వెడల్పు తక్కువగా ఉండటంతో వాహనాల రాక పోకలకు తీవ్ర ఆటంకం కలుగు తోంది.ఈ పరిస్థితుల్లో ప్రజల భ ద్రత,సౌకర్యవంతమైన రాకపో కలు,వాణిజ్య కార్యకలాపాలస జావుగా జరగాలి అంటే పైన తెలియపరిచిన రహదారులను తక్షణమే నాలుగు లైన్ల రహదా రులుగా విస్తరించి ప్రజలు స్వక ర్యా అంతమైన ప్రయాణం చే యటానికి అనుకూలంగా ఉం టది అని అన్నారు.ఈ మార్గా లు కడప నగరానికి హృదయ భాగంలా ఉండి, రోజూ వేలాది వాహనాలు,పాదచారులు ప్ర యాణించే ప్రధాన రహదారు లు.ఈ రోడ్లు ఇరుకుగా ఉండట శీతో తరచూ ట్రాఫిక్ జామ్లు,రో డ్డు ప్రమాదాలు,అత్యవసర సే వలైన అంబులెన్సులు,ఫైర్ వా హనాలు సకాలంలో చేరలేని పరిస్థితి ఏర్పడుతోంది. కడపనగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీ య ప్రణాళికతో ఈ రహదారులను నాలుగు లైన్లుగా అభివృద్ధి చే యడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా నగర అభి వృద్ధికి కొత్త దిశ లభిస్తుంది,ప్ర జల ప్రాణాలు,సమయం, కాపా డబడతాయి.సంబంధిత ము న్సిపల్, జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ అంశాన్ని అ త్యంత ప్రాధాన్యతగా పరిగణిం చి తక్షణమే చర్యలు చేపట్టాల ని ఆయన అధికారులకు విజ్ఞ ప్తి చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్ ను, డైరీని ఆవిష్కరించిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



ఆదివారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను,డైరీ ని వేంపల్లి టిడిపి మండల పరిశీలికుడు రఘునాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ క్యాలెండర్, డైరీ ప్రస్తుత కాలంలో ప్రతి మనిషికి నిత్యవసరాలు అయ్యాయని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్ ను, డైరీ ని అవసరమైన సమాచారంతో జిల్లా ప్రజలకు అందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, కిట్టయ్య, శీను, బాబు, ఫక్రుద్దీన్, బాలాజీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరణ

**ప్రజాభూమి, వేంపల్లె**



ప్రజాభూమి దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను స్థానిక పట్టణంలో రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అనతి కాలంలోనే ప్రజా మరియు అధికారుల అభినందనలు పొందుతున్న పత్రిక ప్రజాభూమి అని పేర్కొన్నారు. ప్రజాభూమి పత్రిక యాజమాన్యానికి మరియు పాత్రికేయులకు నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి పాత్రికేయుడు కేపి.హరి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన- ఫిజియోథెరపీ డాక్టర్. యోగీశ్వర బాబు

**ప్రజాభూమి, వేంపల్లె**



ప్రజాభూమి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఫిజియోథెరపీ డాక్టర్. యోగీశ్వర బాబు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరిస్తు ప్రజాదారణ పొందుతున్న ప్రజాభూమి దినపత్రిక యజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి రిపోర్టర్ లు హరి, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లూయి స్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**ప్రజాభూమి,పులివెందుల**



పట్టణంలోని కచేరీ రోడ్ గీత మందిరం సమీపంలో ఉన్న శ్రీ వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమం లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రెడ్డి హాజరై లూయి స్ బ్రెయిలీ చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అంధుల చేత కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చూపు లేని వారికి దేవుడు మానవ రూపమున లూయిస్ అని తెలిపారు .చుక్కల లిపి ఎంతో మందికీ వెలుగు దీపం అన్నారు . అనంతరం అంధులకు పండ్లు, బ్రె డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంధులు , వృద్దులుఆశ్రమం నిర్వహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## – తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

**– టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల టిడిపి కార్యాలయంలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన ఃప్రజాభూమిః దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను తుంగభద్ర ప్రాజెక్ట్



హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలంతో పాటు మారుతున్న సా ం కే తి క త యుగంలోనూ, ప్రతి ఇంట్లోనూ క్యాలెండర్ ఒక భాగమై ఉంటుందని, అక్షరం ప్రజా గొంతుకగా మారాలని, ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించేలా వార్తా పత్రికల కృషి ఉండాలని ఆకాంక్షంచారు. ప్రజా పక్షన నిలుస్తూ, వాస్తవాలను సమాజానికి చేరవేస్తున్న ఃప్రజాభూమిః యాజమాన్యానికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ప్రజాభూమి దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు నూతన సంవత్సరం, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాభూమి రిపోర్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ వన్ ను పరిశీలించిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందుల పట్టణం నగిరిగుట్ట చిన్నన్నరూములు నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతు ల సంక్షమ బాలుర వసతిగృహం వన్ ను ఏ ఎస్ డబ్ల్యూ ఓ రామాంజనేయులు, బీసీ హాస్టల్ వార్డెన్ మోహన్ తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణం నడిబొడ్డులో 500 సెంట్లలో ఉన్న ఈ హాస్టల్ ను రూపురేఖలు మార్చేందుకు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పట్టణంలోని గాయత్రి కాలనీలో బీసీ హాస్టల్ లో 20 వేల రూపా యలు పెట్టి అద్దెకు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ఆ హాస్టల్ రేకులు తో ఉండడంతో వర్షం వచ్చి నప్పుడు కారుతున్నాయని అందుకే ఈ హాస్టల్ ను మళ్ళీ పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. అద్దెకు తీసుకున్న హాస్టల్ కు సంవత్సరానికి లక్షల్లో బాడుగలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, హాస్టల్ మరమ్మత్తులు చేసేందుకు కృషిచేసి దీని మనుగ డలోకి తీసుకొస్తే విద్యార్థులకు మేలు జరుగుతుం దన్నారు. బీసీ హాస్టల్ ఊరి బయట ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, విష పురుగులు లోపలికి వస్తున్నాయని గతంలో కూడా మా దృష్టికి రావడం జరిగిందన్నారు. అందుకే ఈ హాస్టల్ ను పరిశీలించడం జరిగిందన్నారు.

## ఈనెల 7న మానవత సమావేశం

**– చైర్మన్ బంద్రెడ్డి చక్రపాణి రెడ్డి**

**ప్రజాభూమి, వేంపల్లె**

ఈనెల 7వ తేదిన మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మాసాంతర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శాఖ చైర్మన్ బంద్రెడ్డి చక్రపాణి రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశానికి మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, పురోగతిపై చర్చించనున్నారు. అలాగే చక్రాయపేట మండలం శాఖను ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో బాడి ఫ్రీజర్ ని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు మానవత కుటుంబ సభ్యులు తప్పనిసరి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు మాసాంతర సమావేశం ప్రారంభం అవుతుందన్నారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాభూమి,పులివెందుల**



తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తన నివాసంలో ఉపాధ్యాయ సంఘం నాయ కులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టి ఎన్ యుఎస్ కీలక పాత్ర పోషించాలని, సంఘం మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షం చారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్ యుఎస్ రాష్ట్ర సలహాదారు ఎన్. ఓబులేసు యాదవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య ,జిల్లా అధ్యక్ష లు పద్మభూషణ్ ,ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో మహిళా ఉద్యోగులకు భద్రత కరువా ??

**మహిళా చిరుద్యోగుల పై అధికారి లైంగిక వేధింపులు**

**ప్రజాభూమి,పులివెందుల**

విధులు నిర్వహించాలంటే భయంగా ఉంది. మహిళా ఉద్యోగులకు పులివెందులలో భద్రత లేదా అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.పులివెందుల పురపాలిక కార్యాలయంలో ఒక అధికారి అకృత్యా లు భరించలేక ఉన్నామని మహిళ చిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికులము మమ్మలని కూడా వదలకుండా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు.కార్యాలయం తో పాటు ఇంట్లో కూడా క్లీనింగ్ పనులు చేయాలని హుకుం జారీ చేయడంతో తప్పేది లేక కార్యాలయం లో పని పూర్తికాగానే ఆ అధికారి ఇంటి వద్దకు వెళితే అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని కొందరు మహిళా ఉద్యోగులు తెలిపారు.అలాగే ఆయన మాట వినకపోతే సమావేశం నెపం తో అనేకమార్లు తన కార్యాలయంకు రప్పించుకొని,కనీసం కూర్చో బెట్టకుండా మీటింగ్ మొత్తం నిలబెట్టేవారు అని సచివాలయం ఉద్యోగులు ఆరోపించారు. ఈ సంఘటనలో చాలా రోజుల నుంచి జరుగుతున్న ప్పటికీ ఎవరికైనా చెప్పుకుంటే ఉద్యోగాలకు భద్రత, అవమానం,భయంతో ఎవ్వరికీ చెప్పుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికారి వేధింపులు భరించలేక తాము మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఇలాంటి అధికారి వద్ద తాము పని చేయలేమంటూ, ఈ సంఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ చేపట్టి అధికారిపై చర్యలు తీసుకోవాలని మహిళా ఉద్యోగుల డిమాండ్ చేశారు.

**మునిసిపల్ ఛైర్మెన్ కు మొర పెట్టుకున్న చిరు ఉద్యోగులు**

ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ వివరణ కోరగా అధికారి వేధింపులకు గురి చేస్తున్నారని కొందరు పారిశుద్ధ మహిళ కార్మికులు, సచివాలయ ఉద్యోగు లు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేపట్టి వారికి న్యాయం చేస్తానని చైర్మన్ వరప్రసాద్ తెలిపారు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

**– జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



శనివారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 2026 నూతన సంవత్సర ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆవిష్కరించి తొలిప్రతిని స్వీకరించారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ సమాజంలో వార్తా పత్రికలు మరియు క్యాలెండర్లు ప్రజలకు నిత్యం అవసరమైన సమాచారాన్ని అందించడమే కాకుండా, సామాజిక చైతన్యంలో కీలక పాత్ర పోషిస్తాయని కొనియాడారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికీ మేలు జరగాలని, అభివృద్ధి పథంలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షంచారు. ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజాభూమి దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకోవాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి రిపోర్టర్ హరి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించాలి

**– న్యాయవాది జింక విజయలక్ష్మ**

**ప్రజాభూమి, వేంపల్లె**



బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించేందుకు కృషి చేయాలని న్యాయవాది జింక విజయలక్ష్మ అన్నారు. ఆదివారం జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలోనీ మున్సిపల్ గ్రౌండ్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అలాగే బధిరుల మహిళలకు ముగ్గుల పోటిలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శివచంద్రా రెడ్డి భోజన సౌకర్యాన్ని అందించినట్లు వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం ఐఇఆర్టీ యశోద వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు



కిషోర్, మహిళా అధ్యక్షురాలు ధరణి కుమారి, నాగమణి, ఇర్ఫాన్, నారాయణ రెడ్డి, సంతోష్, షాకీర్, భరత్ కుమార్ రెడ్డి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**అఖిలపక్ష కమిటీ డిమాండ్**

**ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా**



రాయచోటి కేంద్రంగా 14 మండలాలను కలుపుకొని రాయచోటి నీ ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎన్జీవో హోమ్ లో ఆదివారం ఉదయం అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమై అన్నమయ్య జిల్లా మూడుముక్కలైన తర్వాత రాయచోటికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలు పాటు జిల్లా కేంద్రంగా కొనసాగిన రాయచోటి భవిష్యత్తును ప్రభుత్వం ఎటూ కాకుండా అగమ్య గోచరంగా చేసిందని రాయచోటికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయచోటిలో ఇప్పటికే కలెక్టర్ ఆఫీసు బంగ్లా ఎస్పీ ఆఫీసు బంగ్లా లతోపాటు సుమారు 70 రకాల ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటి కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అంతేకాకుండా జిల్లా కేంద్రం ఉందని భరోసాతో అన్ని వర్గాలు రంగాల ప్రజలు గ్రామాలలో ఆస్తులు సైతం అమ్ముకొని రాయచోటి కేంద్రంలో నివాసాలు కొనుగోలు చేయడం స్థలాలు కొనుక్కోవడం జరిగిందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలందరికీ కూడా తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష కమిటీ విమర్శించింది. గత ఎన్నికల సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మారని అన్నారు. రాయచోటి ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే సుదూర ప్రాంతంలో ఉన్న మదనపల్లెలో రాయచోటిని విలీనం చేయడం ఈ ప్రాంత వాసులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దడానికి రాయచోటి కేంద్రానికి సమీపంలోనే ఉన్న కడప జిల్లాలోని సుండుపల్లి వీరబల్లి చక్రాయపేట మదనపల్లి జిల్లాలోని కేవీ పల్లి కలకడ గుర్రంకొండ పెద్దమండెం అనంతపురం జిల్లాలోని ఎన్ పి కుంట మండలాలతోపాటు రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు చిన్నమండెం సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల తోపాటు 14 మండలాలను రాయచోటి కేంద్రంతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మండలాలన్నీ కూడా రాయచోటికి కేవలం 30 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్నాయని ఈ మండలాల ప్రజలందరూ కూడా అన్ని రకాల పనులకు ఇతర అవసరాలకు రాయచోటిని ఆశ్రయిస్తుంటారని భౌగోళికంగా కూడా శేషాచల అటవీ ప్రాంతానికి పడమటి ప్రాంతానికి ఈ మండలాలు చెందుతాయని వారన్నారు. ఈ సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ పి టి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు లోక్సత్తా గిరిబాబు యాదవ్ ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్, రజక సంఘం శ్రీనివాసులు రమేష్ రమణ ఎంఐఎం పార్టీ ఎం ఖాదర్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై కృష్ణ లంబాడి సంగం శంకర్ నాయక్ ఎస్ టి యు నాయకులు వై విశ్వనాథరెడ్డి హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రెడ్డి అప్ప రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్ , ఎం వెంకటరమ జనసేన పార్టీ రియాజ్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం సహారా వెల్ఫేర్ అసోసియేషన్ అఫ్తాబ్ ఐ ఏ ఎల్ న్యాయవాదులు డి నాగమణి నిరంజన్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ కె విక్రమ్ ఆర్ అమీర్ భాష బహుజన రక్షణ సమితి నాయకులునాగార్జున ఉపాధ్యాయులు రెడ్డన్న ఎస్ జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు

**6 న ఉద్యమ కార్యాచరణ సమావేశం :** ఈనెల ఆరవ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణ ప్రముఖులతో పాటు అఖిలపక్ష కమిటీ నాయకులను రాయచోటి అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సమావేశపరిచి 14 మండలాల తో కలిపి రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ఏర్పాటు చేయాలని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు

## రాణితోపు లో మినీ సంక్రాంతి సంబరాలు

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందుల పట్టణంలోని స్థానిక నగరవనం వైయస్సార్ ఇందిరమ్మ రాణి తోపులో వాకింగ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మినీ సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇందులో మహిళలు ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. అలాగే వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరము వాకర్స్ ఇందిర వనములో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం వాకర్స్ అంత కలిపి ఎంతో ఉత్సాహంగా ఆనందంగా గడిపారు. అనంతరము విందులో పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి ధనుర్మాస ప్రత్యేక పూజలు

**ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అంకాలమ్మ తల్లి**

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్త మాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనా మార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుం దని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధాశ్రమానికి దాతల వితరణ

**ప్రజాభూమి, వేంపల్లె**




వేంపల్లెలోని పాత గండి రోడ్డులో గల మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధుల వృద్ధాశ్రమానికి దాతలు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. స్థానిక పట్టణంలోని గాంధీరోడ్డుకు చెందిన మహిళా స్ట్రీట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఆదివారం ఆ వృద్ధాశ్రమానికి అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను ఆశ్రమ నిర్వాహకులు అల్ఫాన్స్ రెడ్డికి అందజేశారు. అలాగే వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి సమాజంలోని నిరాశ్రయుల పట్ల బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. వృద్ధులు దాతల సహకారం మరువలేనిది అన్నారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిద్రమత్తులో మున్సిపల్,రెవెన్యూ యంత్రాంగం

**ధర్మవరం పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ కమర్షియల్ స్థలాలు కబ్జా**
**మున్సిపల్ రిజర్వ్ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి విచ్చలవిడిగా దోపిడి**
**మాకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ,మున్సిపల్ యంత్రాంగం**

**ప్రజా భూమి, ధర్మవరం**



గత వైసిపి ప్రభుత్వం హయాంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ రెవెన్యూ కమర్షియల్ స్థలాలను కబ్జా చేసి కమర్షియల్ బిల్డింగులు కట్టి విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎక్కడపడితే అక్కడ కోట్ల రూపాయలు విలువచేసే మున్సిపల్,రెవెన్యూ స్థలాలను కబ్జా చేశారని వాటిపై ఎన్నిసార్లు మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోవడంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని తీవ్రస్థాయిలో తెదేపా నాయకులు మండిపడ్డారు. ఎర్రగుంట సర్కిల్లో గల 626 సర్వేనెంబర్ లో మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని పెద్ద ఎత్తున స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధి, మరియు కొంతమంది వైసీపీ నాయకులు కబ్జా చేసి నిషేధిత భూమిని తమ అధికార దర్పంతో రిజిస్టర్ చేయించుకుని కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మించారని తక్షణమే మున్సిపల్ రిజర్వుడ్ స్థలాల్లో నిర్మించిన కమర్షియల్ భవనాలను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం తీసుకోవాలని తెదేపా నాయకులు రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు రెవెన్యూ, మున్సిపల్ రిజర్వ్ స్థలాలను కాపాడడంలో అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానిక వైసీపీ నాయకులకు భయపడి చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని తెదేపా నాయకులు అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా పార్థసారథినగర్ 25వ వార్డులో స్థానిక ప్రజాప్రతినిధి మున్సిపల్ రిజర్వుడు స్థలాన్ని కబ్జా చేసిన విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి,రెవెన్యూ అధికారుల దృష్టికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, నారాలోకేష్ బాబు దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని అయితే స్థానికంగా ఉన్నటువంటి అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు తక్షణమే ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడిన రెవెన్యూ, మున్సిపల్ రిజర్వుడు స్థలాలను వెంటనే స్వాధీన పరచుకోవాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. వైయస్సార్సీపీకి చెందిన విషపత్రికలో లేనివి ఉన్నట్లుగాను, ఉన్నవి లేనట్లుగాను వ్రాసి తెలుగుదేశం పార్టీపై బురద చల్లాలని ప్రయత్నిస్తోందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా చేసిన కబ్జాలను ప్రజల దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని విష పుత్రిక సాక్షిని తెదేపా నాయకులు ప్రశ్నించారు.తక్షణమే ధర్మవరం నియోజకవర్గంలో కబ్జాలకు గురైన వైసీపీ నాయకుల కబంధ హస్తాలలో ఉన్న రెవెన్యూ,మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి ఫలితాలు సాధించగలం

**.. శెట్టిపి జయచంద్రా రెడ్డి.**

**ప్రజా భూమి, ధర్మవరం**



ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు సమయం తక్కువ ఉన్నందున ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని రేగటీ పల్లి రోడ్డు లో ఉన్న ఏఐఎస్ఓ, శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత మాక్ టెస్టు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో గల పలు పాఠశాలల నుండి 600 మందికి పైగా విద్యార్థినులు హాజరు రావడం జరిగింది. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు సమయం చాలా తక్కువగా ఉన్నందున ఉన్న సమయంలోనే విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివి మంచి మార్కులను సాధించాలని వారు తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు ఉచిత మాక్ టెస్టు ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా చూసుకోవాలని, మార్కుల వేటలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మానుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుతూ ఏవైనా సందేహాలు ఉంటే అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోవాలని అటువంటప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలరని తెలిపారు.డైరెక్టర్ బాలం లక్ష్మనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని, విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా చేయటం తమ అంతిమ లక్ష్యం అని, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థులలో చైతన్యం కలిగించిన ప్రిన్సిపాల్, ఏఐఎస్ఓ మరియు ఏపీఎస్ఎఫ్ కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి శివ, కళాశాల ఇంచార్జి రమేష్ పాల్గొన్నారు.

# 11న రాష్ట్ర పండుగగా వడ్డే ఓబన్న జయంతి

**రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత**
**అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం**
**అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహణ**
**గతంలోనే శాశ్వత జీవో జారీ : మంత్రి సవిత**



అమరావతి : ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈ నెల 11వ తేదీన రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్టు బీసీ సంక్షమ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఓబన్న జయంతిని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, అనంతపురం పట్టణంలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు నేతృత్వంలో వడ్డెర సామాజిక వర్గీయులు మంత్రి సవితను కలిసి, వడ్డే ఓబన్న జయంతిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ, విశ్వకర్మ, వాల్మీకి, కనకదాస, భగీరథ, వడ్డే ఓబన్న, గౌతు లచ్చన్న జయంతులను అధికారికంగా నిర్వహించామన్నారు. బీసీల ముద్దు బిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఈ నెల 11న రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నామన్నారు. అనంతపురం పట్టణంలో ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓబన్న జయంతికి రాష్ట్ర పండుగగా నిర్వహించేలా గతంలోనే కూటమి ప్రభుత్వం శాశ్వత జీవో జారీచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలవారికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన జయంతి నిర్వహణను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించారన్నారు. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడంపై ఆయన సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, డైరెక్టర్లు, వడ్డెర సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజయ భార్గవి

**-జ్ఞాపిక అందజేసిన బోడే రామచంద్ర యాదవ్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం మండలం కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న విజయ భార్గవి విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మక సావిత్రిబాయి పూలే దక్షణ భారత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ అవార్డును విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు బోడె రామచంద్ర యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం, వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడం, విలువల ఆధారిత విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో విశేష కృషి ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. అదేవిదంగా గత మూడు సంవత్సరాలుగా సావిత్రి బాయి పూలే అవార్డు ను అందుకుంటున్న తెలిపారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, కాలుష్య నియంత్రణ, అనారోగ్య సమస్య లకు పరిష్కారం, రోడ్డు ప్రమాదాల నివారణ, పారిశ్రామిక వ్యర్థాల నివారణ, తదితర వాటిలో నూతన ఆవిష్కరణ లు చేసినందుకు పలు అవార్డులు,పలువురు ప్రముఖులు చేత ప్రశంసలు అందుకున్నారు.ఈ అవార్డు లభించడంతో సహోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు విజయభార్గవికి అభినందనలు తెలిపారు.

# ఎల్ఆర్జీ పబ్లిక్ పాఠశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రూరల్ మండల పరిధిలో ఎల్ఆర్జీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో షోటోకాన్ కరాటే డో ఆధ్వర్యంగా బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 72 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షల్లో శారీరక నైపుణ్యాలు, క్రమశిక్షణ ప్రదర్శించి తమ స్థాయి బెల్టులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భారతి విద్యార్థుల కృషి, సామర్థ్యాన్ని అభినందించారు. క్రమం తప్పకుండా కరాటే సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. తద్వారా క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవచ్చని తెలిపారు . కాగా గ్రేడింగ్ ఫలితాలు ఇలా ఉన్నాయి. బ్లాక్ బెల్ట్: 1, బ్రౌన్ బెల్ట్ (1వ స్థాయి): 3, గ్రీన్ బెల్ట్: 19, ఆరెంజ్ బెల్ట్: 20, ఎల్లో బెల్ట్: 31, డిప్లొమా సర్టిఫికెట్: 2 అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే డో పి.రఫీక్ అహ్మద్ పరీక్షలను సమగ్రంగా పర్యవేక్షించారు. సీనియర్ ఇన్స్ట్రక్టర్లు రియాజ్ బాషా, రాజేష్, ప్రవీణ్ కుమార్, సాదిక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం

**-కార్యాలయ ప్రారంభంలో విశ్రాంత న్యాయమూర్తి కిష్టప్ప**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



మానవ హక్కుల చట్టాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని విశ్రాంత న్యాయమూర్తి కిష్టప్ప, ప్రజా మానవ హక్కుల చట్టం జాతీయ అధ్యక్షులు నాగేంద్ర లు పేర్కొన్నారు. ఆదివారం హిందూపురంలో ప్రజా మానవ హక్కుల రాయలసీమ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి మాట్లాడుతూ, మానవ హక్కుల చట్టాల గురించి అవగాహన కల్పించి ప్రజలకు చైతన్యం తీసుకురావాలని సూచించారు. అలాగే మైనార్టీ, బాల, బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, సయ్యద్ బాబా ఫక్రుద్దీన్, టిడిపి ఆర్ఎంఎస్ షఫీవుల్లా, శివశంకర్, డాక్టర్ కె.సి.కె నాయక్, సయ్యద్ రఫీక్, రాయలసీమ అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హఫీజ్, సహాయ కార్యదర్శి అశ్వర్థ నారాయణ, హిందూపురం అధ్యక్షులు ఏ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని నారాయణ కళాశాల

**-చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ. ధర్నా**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ. నాయకులు డిమాండ్ చేశారు. సెలవు రోజైన ఆదివారం కూడా తరగతులను నిర్వహించడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ. పట్టణ అధ్యక్షులు భరత్ చంద్ర మాట్లాడుతూ, విద్యార్థులకు సెలవు రోజులలో సెలవు లేకుండా మానసిక ఆవేదనకు గురి చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని ఈ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాల ముందు అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేష్, కిరణ్, శివ, హేమంత్, నవీన్, అభి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానోపాధ్యాయుల 75 వసంత వేడుకలు!

**ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (ఎపిహెచ్ఎంఎ ) 75 వసంతాల సందర్భంగా చిన్మయ పాఠశాలలో ఆదివారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ఆ సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు మనోజ్ ఆరాధ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల హెచ్ఎం లుగా పదోన్నతి పొందిన వారిని ఘనంగా సన్మానం చేశారు. సత్య సాయి జిల్లా అధ్యక్షులు మనోజ్ ఆరాధ్య మాట్లాడుతూ, ఎపి హెచ్ఎంఎ అసోసియేషన్ ఏర్పడి 75 వసంతాలు కావడం ఎంతో హర్షణీ యమన్నారు. అటు విద్యాభివృద్ధికి ఇటు తమ సమస్యల సాధన కోసం పాటు పడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఇఒ లు నాగరాజు నాయక్, గంగప్ప, యూనియన్ నేతలు జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఫణి కుమార్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# కథా సంపుటాలకు ఆహ్వానం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా తపన సాహిత్య వేదిక , టీచర్స్ కాలనీ హిందూపురం వివిధ ప్రాంతాల తెలుగు కథా రచయితల నుండి కథా సంపుటాలను ఆహ్వానిస్తోందని తపన సాహిత్య వేదిక నిర్వాహకులు సడ్లపల్లె చిదంబర రెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 2025 నుండి డిసెంబర్ 2025 మధ్య ప్రచురించిన కథా సంపుటాలను నాలుగు ప్రతులను 2026 మార్చి 31వ తేదీ లోపు పంపాలని సూచించారు. వాటిలో ఉత్తమ కథల పుస్తకంగా న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన పుస్తకానికి రూ.10 వేల నగదుతో పాటు ‹సడ్లపల్లె పురస్కారం› , జ్ఞాపికతో గౌరవించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తపన సాహిత్య వేదిక మిత్రులు ఏటిగడ్డ ఆశ్వర్థ నారాయణ, సిద్ధగిరి శ్రీనివాస్, ఎన్.ఎం. రాజశేఖర్ రెడ్డి, యువకవి గంగాధర్ పాల్గొన్నారు. పుస్తకాలుసడ్లపల్లి చిదంబర రెడ్డి ఇంటి నెంబర్:21-6-138,టీచర్స్ కాలనీ, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, 515201 అన్ని చిరునామాకు పంపాల్సి ఉంటుందని తెలిపారు.

# శిక్షణ ఇచ్చారు... కుట్టు మిషన్లు మరిచారు...!!!

**-మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వ హామీలకు బ్రేక్**
**-మంత్రి సొంత జిల్లాలోనే అమలు కాని పథకం**
**-కుట్టుమిషన్ల కోసం మహిళల ఎదురుచూపులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధితో నిలదొక్కుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన టైలరింగ్ శిక్షణ పథకం మహిళలకు నిరాశగా మారింది. మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్లు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం శిక్షణ పూర్తయి నెలలు గడిచినా మిషన్ల ను మాత్రం మరిచిపోయింది. మహిళల ఆర్థిక స్వావలంబన మాటలకే పరిమితమవుతోంది. పట్టణ, గ్రామీణ మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైలరింగ్ కుట్టు శిక్షణలు ముగిశాయి. మొదటి బ్యాచ్ శిక్షణ పొందిన మహిళల్లో కొంత మందికి ఉచితంగా అందిస్తామన్న టైలరింగ్ మిషన్లు అందించారు. మిగిలిన వారికి ఇవ్వాల్సి ఉన్నా ఇంత వరకు ఇవ్వలేవు. మూడు విడతలో శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళలకు ఇవ్వాల్సిన మిషన్ల జాడ లేక పోవడంతో బీసీ కార్పొరేషన్ లో స్తబ్దత నెలకొంది. శాఖాపరంగా లబ్దిదారులకు యూనిట్ల మంజూరు నిలిచింది. అదరణ- 3 పథకం ఇంకా కొలిక్కి రాకపోవడంతో లబ్దిదారుల్లో ఆందోళన నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక జిల్లా వ్యాప్తంగా టైలరింగ్ శిక్షణ అవసరాలను గుర్తించి ఉమ్మడి జిల్లాలో ఈబీసీ కార్పొరేషన్ ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలు 18 నుంచి 50 ఏళ్లలోపు వారికి ఉచిత శిక్షణను గత ఏడాది ఫిబ్రవరి 5వ తేదిన పట్టణంలో బిసి సంక్షమ శాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. మూడు బ్యాచ్ లకు శిక్షణ ఇచ్చారు. మొదటి బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మే 5వ తేదిన పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి కొంత మందికి కుట్టు మిషన్లు ఇచ్చారు. అనంతరం హిందూపురం పట్టణంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాలతో పాటు మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో సైతం కుట్టుశిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు కుట్టులో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమకు కుట్టు మిషన్లు ఇవ్వాలని అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. చివరకు గత వారం పురపాలక సంఘ కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో సైతం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, బాలయ్య పీఏ వీరయ్యలకు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు కుట్టు మిషన్లు ఇవ్వాలని వినతులు ఇచ్చారు.






**సర్టిఫికెట్లు లేదు...... మిషన్లు లేవు....**

శిక్షణకు మహిళల ఎంపిక పారదర్శకంగానే చేపట్టారు. మూడు నెలలు కాలంలో 75 శాతం హాజరు ఉంటేనే సర్టిఫికెట్ ఇస్తామని నిబంధన పెట్టారు. వీరికి ముఖ అధారిత హాజరును పరిగణనలోకి తీసుకున్నారు. మహిళలకు వెసులు బాటు ప్రకారం ఉదయం తొమ్మిది, మధ్యాహ్నం రెండు దాటాక శిక్షణ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 36 బ్యాచ్ కింద 3,500 మందికి శిక్షణ పూర్తి చేశారు. వాస్తవంగా 65 సెంటర్ల ద్వారా ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యం కాగా ఉన్నంతలో వేగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి శిక్షణకు ప్రభుత్వం నడుం బిగించింది. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలి. మరోవైపు ఉత్తమంగా ప్రతిభ చాటిన వారికి ఫ్యాషన్ డిజైన్ల కోర్సుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం యోచించింది. మిషన్లు పంపిణీ లేకపోవడంతో లబ్దిదారులు అధికారులను నిలదీస్తున్నారు.

**ఎందుకీ ఈ జాప్యం...!**

శిక్షణ కేంద్రాలు ఏర్పాటు, ట్రైనీల పేరిట ఒక్కొక్కరికి రూ.21 వేలు గరిష్టంగా ఖర్చు పెట్టారు. మిషన్లు కొనుగోలుకు ఇంకా టెండర్లు పిలవలేదా... లేదా రాష్ట్రవాప్తంగా శిక్షణలు పూర్తికాలేదా... అంటే అధికారుల వద్ద సమాచారం లేదు. కుట్టు శిక్షణలు నేర్చుకొని ఖాళీగా కూర్చోవాలా...అంటూ మహిళలు నిట్టూర్చుతున్నారు. నేర్చుకున్నది మర్చిపోతామన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషయమై బీసీ కార్పొరేషన్ అధికారులను అడిగితే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో మాకు తెలియదు. శిక్షణలు పూర్తిచేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకే మేము నడుచుకుంటామన్నారు.

**శిక్షణ పూర్తి....ఉపాధి శూన్యం**

టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఇంటి వద్దే ఉపాధి ప్రారంభించాలని ఆశించారు. అయితే మిషన్లు లేక ఇవ్వక పోవడంతో ఉపాధి ఎలా ప్రారంభించాలని మహిళలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కనీసం శిక్షణ పూర్తి అయినట్లు సర్టిఫికెట్లు ఇచ్చి ఉంటే బయట గార్మెంట్స్ కు వెళ్లి ఉపాధి అవకాశం పొందేవారమని, సర్టిఫికెట్లు లేకపోవడంతో కుటుంబ ఆదాయం పెరుగుతుందన్న ఆశలు అవిరవుతున్నాయి.

**ఫిర్యాదులపై ప్రభుత్వ మౌనం**

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పలుమార్లు అధికారులను ఆశ్రయించి ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన లేదు.‹త్వరలో మిషన్లు ఇస్తాం› అన్న మాటలు తప్ప, కార్యరూపం దాల్చిన చర్యలు కనిపించడం లేదు.

**మంత్రి సొంత జిల్లాలో ఇదే పరిస్థితి...!**

ఈ పరిస్థితి మంత్రి సొంత జిల్లాలోనే కొనసాగుతుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇక్కడే ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి మరింత దయనీయంగా ఉండవచ్చన్న అందోళన వ్యక్తమవుతోంది. పథకాలు కేవలం ప్రచారానికేనా... శిక్షణ ఇచ్చి మిషన్లు ఇవ్వకపోతే మా జీవితం ఎలా మారుతుంది..? ఇదేనా మహిళా సాధికారతా లేక ప్రభుత్వ మోసమా అని శిక్షణ పొందిన మహిళలు ప్రశ్నిస్తున్నారు.

# బోయ గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ అంబిక

**ప్రజా భూమి అనంతపురం ప్రతినిధి**





పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మనారాయణ పుంగనూరు నియోజక వర్గంలోని ప్రముఖ పుణ్యక్షత్రం శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక వాల్మీకి సంఘ నాయకులు, కూటమి పార్టీ నేతలు టీం అంబికా సభ్యులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవారిని హృదయపూర్వకంగా ప్రార్థించారు. మదనపల్లి పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో జీనియస్ మైండ్ మేకింగ్ కోడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్, దుబాయ్‌లో ఐటీ నిపుణుడైన వాల్మీకి ముద్దుబిడ్డ గంగాధర్ సాఫ్ట్‌వేర్ స్టార్టప్ సంస్థ జీనియస్ మైండ్ మేకింగ్ కోడ్ ప్రవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. వాల్మీకి యువతీఉయువకుల కోసం వాల్మీకి వివాహ వేదిక వెబ్‌సైట్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ యువతీ, యువకులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గంగాధర్ చేస్తున్న కృషి అభినందనీయం అని ఎంపీ అంబిక కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

సోమవారం 05 జనవరి 2025


## ఒంటరిగా ఉన్న ఏడేళ్ల బాలిక పై అత్యాచారయత్నం

### పక్కింటి పిల్లల అప్రమత్తతతో తప్పించుకున్న నిందితుడు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

బాలికల భద్రత పై ఆందోళన కలిగించే ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఏడేళ్ల బాలికను లక్ష్యంగా చేసుకుని నాగరాజు అనే వ్యక్తి ఆమెను మాయమాటలు చెప్పి వాళ్ల ఇంటికే తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించేందుకు యత్నించినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన పక్కింటి పిల్లలు పెద్దగా అరవడంతో అప్రమత్తమైన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియజేయగా..వారు నిన్నటి రోజు మధ్యాహ్నం తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుచానూరు సీఐ సునీల్ కుమార్, మాట్లాడుతూ.. ఘటన పై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటాం. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తాం అని అన్నారు. బాలికల భద్రత పై తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు...

## భగవద్గీతను పాఠ్యాంశంగా పిల్లలకు ప్రవేశపెట్టాలి మల్లెంబాకం.ముని కృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

భగవద్గీతను పాఠ్యాంశంగా విద్యార్థులకు ప్రవేశపెట్టాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ప్రతి ఒక్కరు సరళంగా తెలుగులో చదివే విధంగా భగవద్గీతను విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రతి ఒక్కరు భగవద్గీత పఠణం చేయాలని తెలిపారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా ఈ భవద్గీతను ఇస్తానన్నారు. భగవద్గీత చదివిన విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి విలువలు నైతికతను యువతకు బోధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నాను అన్నారు. భవద్గీత బోధనలో విద్యార్థుల వ్యక్తిగత వికాసానికి ధర్మబద్ధమైన జీవితానికి దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కర విద్యార్థి భగవద్గీత పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. భగవద్గీతను తీసుకున్న విద్యార్థులకు త్వరలో భగవద్గీత పై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహిస్తామని తెలిపారు...

## ఖాదీ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ గుమ్మడిపూడి.దశరథ చారి, కార్యదర్శి కళా సృష్ట



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

విజయవాడ మహా నగరంలోని మేదిస్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాది మహోత్సవ ఎగ్జిబిషన్ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం 03 – 01 –2026వ తేదీ నుండి 12 – 01 – 2026వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన ప్రారంభించుటకు కేశనేని శివనాథ్ ఎంపీ లోకసభ సభ్యులు రావడం జరిగింది. వారి చేతుల మీదుగా.. ఈ యొక్క ప్రదర్శన ప్రారంభించడం జరిగింది. ఈ ప్రదర్శనలో భారతదేశ నలుమూలల నుంచి ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను మరియు



చేతి వృత్తి హస్తకళలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాళహస్తి నుండి కలంకారి మరియు కొయ్య బొమ్మలు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన యొక్క ముఖ్య ఉద్దేశం కళాకారులు తయారు చేసినటువంటి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్మే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలో సుమారుగా 100 స్టాళు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన ఉదయం 10 గంటల నుండి రాత్రి 9:00 వరకు జరుగుతుంది. ఈ అవకాశాన్ని విజయవాడ మహానగర ప్రజలు సద్వినియోగం చేసుకొని ఖాది మరియు గ్రామీణ పరిశ్రమలు మరియు వివిధ రకాలైనటువంటి చేనేత ఉత్పత్తులను, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను కొనుగోలు చేసి కళాకారుల అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరడమైనది. ఈ యొక్క ప్రదర్శనలో శ్రీ కేశినేని నాని లోకసభ సభ్యుని దృశ్యాలువతో కప్పి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంజరిగింది. వారికి శ్రీకాళహస్తిలో తయారు చేస్తున్నటువంటి కొయ్య బొమ్మలను మరియు కలంకారి ఉత్పత్తులను చూపించడం జరిగింది వారు అక్కడ ఉన్నటువంటి ఉత్పత్తుల్లో అంతా కూడా పరిశీలించి కాళహస్తిలో తయారు చేస్తున్నటువంటి కొయ్య బొమ్మలు మరియు కలంకారి కళలు అద్భుతంగా ఉన్నాయని తెలియజేశారు...

## డక్కిలిలో ఉచిత వైద్యశిబిరం

### ఎంప్లాయిస్ జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ ఉచితం

### కిడ్నీ సంబంధిత బాధితులకు ఉచిత డయాలసిస్ చేయబడును




ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో రమణ ప్రథమ చికిత్స కేంద్రం కరెంట్ ఆఫీస్ పక్కన కమ్మపల్లి రోడ్డు నందు తిరుపతి రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరము ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడును.ఆధునిక పద్ధతి ద్వారా కోత కుట్టు లేకుండా లేజర్ మరియు లేపారో స్కోపీ పద్ధతి ద్వారా ఉచిత ఆపరేషన్ చేయబడును. ముఖ్యంగా ఎంప్లాయ్ హెల్త్ స్కీం మరియు జర్నలిస్ట్ హెల్త్ స్కీం ద్వారా అర్హులైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయబడును. మండలంలో ప్రజలకు కిడ్నీ సమస్యలు ఉంటే సంబంధిత బాధితులకు ఉచితంగా డయాలసిస్ చేయబడును తెలియజేశారు. నెఫ్రాలజీ, యూరాలజీ,న్యూరాలజీ,ప్లాస్టిక్ సర్జరీ,ఎముకల కీళ్లు, జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ విభాగం ద్వారా అన్ని రకాల జబ్బులకు చూడబడును. ఈ సదవకాశాన్ని డక్కిలి మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డెక్కిలి ఆర్ఎంపీ డాక్టర్ రమణ కోరారు

## తిరుచానూరు అమ్మవారి ఆలయం వద్ద వసూళ్ల దందా..

### మద్యం మత్తులో యాత్రికుల పై అసభ్య ప్రవర్తన - ఫిర్యాదుల పై చర్యలు శూన్యం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం గేట్ నెంబర్ – 3 పరిసరాలు భక్తులకు భయాందోళన కలిగించే ప్రాంతంగా మారుతున్నాయి. 'నామాలు పెడతాం' అంటూ కొందరు వ్యక్తులు యాత్రికులను ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలను లక్ష్యంగా చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. మద్యం మత్తులో అసభ్య ప్రవర్తన బాధితుల సమాచారం ప్రకారం, ఈ వ్యక్తులు మార్నింగ్ నుంచే స్నానం చేయకుండా..మద్యం సేవించిన స్థితిలో యాత్రికులతో అసభ్యంగా అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నామాలు వేయించుకోనని చెప్పిన భక్తులను బలవంతంగా తాకుతూ.. బెదిరిస్తూ..100 నుంచి 500 రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వనప్పుడు దూషణలు, బెదిరింపులకు దిగడమే కాకుండా..కొన్ని సార్లు మహిళలు, పిల్లల పై అసభ్య సంకేతాలు, మాటలు ఉపయోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దొంగతనాలకూ పాల్పడుతున్నారనే ఆరోపణలు ఈ ఘటనల మధ్య యాత్రికుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, బ్యాగులు మాయమవుతున్న ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారం పై ఇప్పటికే పది సార్లకు పైగా ఫిర్యాదులు అందినప్పటికీ కఠిన చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం పై మండిపాటు. ఈ విషయమై ప్రజా భూమి రిపోర్టర్ ఆలయ ఏవీఎస్ఓను ఫోన్ ద్వారా సంప్రదించగా.. స్పందన లేకపోగా మెసేజ్‌కు "డెఫినెట్లీ చేస్తాం" అనే సమాధానం మాత్రమే వచ్చిందని తెలిపారు. ప్రతిసారి నాలుగు రోజులు హడావుడి చేసి తర్వాత మళ్లీ పరిస్థితిని వదిలేస్తున్నారనే ఆరోపణలు భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి. "ఇది భక్తి స్థలం కాదు..భయస్థలం అయింది" ఇది ఒక్కరోజు సమస్య కాదు. రోజూ ఇదే పరిస్థితి. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు భయం కలుగుతోంది. తిరుచానూరు ఊరి పరువు, గౌరవం దెబ్బతింటోంది" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ అక్రమ వసూళ్ల దందా పై మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించే వారి పై క్రిమినల్ కేసులు. గేట్ నెంబర్ – 3 వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు నిరంతర పోలీస్ పహారా..ఆలయ విజిలెన్స్ సిబ్బంది నియామకం బాధ్యుల పై శాశ్వత నిషేధం విధించాలని యాత్రికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోజూ వేలాది మంది భక్తులు వచ్చే ప్రసిద్ధ దేవాలయం వద్ద ఇలాంటి ఘటనలు కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, భక్తుల భద్రత కోసం ఇకైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు...



## ఆ నిరాధారమైన వార్త కథనాన్ని నమ్మకండి- తిరుపతి జిల్లా పోలీస్ శాఖ




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తురక.అమరనాథ్ – తిరుపతి

తిరుమల పవిత్ర ప్రదేశంలో ఈ రోజు ఉదయం మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయనే అంశం పై కొన్ని సోషల్ మీడియా వార్తా మాధ్యమాల్లో ప్రసారం అవుతున్న వార్తలకు సంబంధించి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయడం అవసరమని భావిస్తున్నాము అని తిరుపతి పోలీసు అధికారులు తెలిపారు. మద్యం బాటిళ్లు లభ్యమైన ప్రదేశం, పోలీసు అతిథి గృహానికి ప్రత్యక్ష సంబంధం లేనిది. బాటిళ్లు లభ్యమైన ప్రాంతం బాలాజీ కాలనీ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న పిట్టగోడ వెనుక చెట్ల పొదల దగ్గర పోలీసు అతిథి గృహం ఆ ప్రదేశానికి సుమారు 25, 50 అడుగుల ఎత్తులో గుట్ట పై ఉంది. కాబట్టి రెండు ప్రదేశాలకు నేరుగా సంబంధం ఉన్నట్లు ప్రచారం చేయడం సరైంది కాదు. అది ఒక సాధారణ కార్ పార్కింగ్ ప్రదేశం మాత్రమే!. భక్తులు మరియు వాహనదారులు ఉపయోగించే రోడ్ మార్జిన్ వద్ద వాహనాలు నిలిపి ఉంచే లొకేషన్ సమీపంలోనే ఈ బాటిళ్లు పడివున్నట్లు గుర్తించబడింది. పాత మద్యం బాటిళ్లు వర్షానికి తడిసి లేబుల్స్ వదిలిపోయిన స్థితి. బాటిళ్లను పరిశీలించగా అవి పాత బాటిల్ లాగా కనిపిస్తోంది. ఎక్సైజ్ శాఖతో కలిసి వాటి సరఫరా వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. తాగిన వారు యాదృచ్ఛికంగా పడేయడం జరిగిందా? లేక ఉద్దేశ్యపూర్వకంగా పాత బాటిల్ ను తీసుకొని వచ్చి పెట్టారా అనే దాని పై సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలించడంతో పాటు, అన్ని విధాలుగాను లోతైన విచారణ జరుగుతోంది. ఎక్సైజ్ ఎస్.హెచ్.ఓ కూడా విచారణలో భాగం. తిరుమల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ని పిలిపించి వివరణ తీసుకున్నారు. తిరుమలలో నిబంధనల అమలులో టీటీడీ , పోలీసులు అండ్ విజిలెన్స్ కట్టుబడి ఉన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో టిటిడి, పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సమన్వయంతో పని చేస్తున్నారు. ఎవరి నిర్లక్ష్యం లేదా ప్రమేయం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటాం.

**ప్రజలకు విజ్ఞప్తి :** నిర్ధారించని సమాచారం నమ్మకుండా అధికారిక సమాచారం కోసం వేచి చూడండి అని తెలుపుతున్నారు. తిరుమల శాంతి భద్రతల పై విశ్వాసం ఉంచండి. జరిగే విచారణ ఫలితాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేస్తాము అని తిరుపతి పోలీస్ వారు తెలిపారు...

## గ్రామ స్థాయి నుంచే బీజేపీ బలోపేతం కార్యకర్తలే అసలైన బలం

### బీజేపీ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షలు పాల పద్మనాభం - పిచ్చాటూరు కీలపూడిలో ఆత్మీయ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త గ్రామ స్థాయి నుంచే అంకితభావంతో పనిచేయాలని బీజేపీ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షలు పాల్ పద్మనాభ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా పాల్ పద్మనాభ యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ దేశవ్యాప్తంగా తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ పార్టీ పటిష్టం కావాలంటే ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ బీసీ ఐక్యవేదిక కార్యదర్శి పల్లా మునిశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ, అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన బాధ్యతల స్వీకరణకు ఘన సత్కారం...:** యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పాల్ పద్మనాభ యాదవ్‌తో పాటు పల్లా మునిశేఖర్ యాదవ్‌లను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం, బీజేపీ నేతలు వి. గజేంద్ర, గురుదేవ్, హరిబాబు రెడ్డి, పురుషోత్తం, సత్యనారాయణ రెడ్డి, నల్లి బాబు యాదవ్, తేజ, అయ్యప్ప, ఆనంద్, దిలీప్, వాసు, పరందామన్, అన్వేష్, సురేష్, గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ముఖ్యమంత్రి సహాయ నిధిని 27మంది బాధితులకు 20లక్షల,14 వేల,371రూపాయలను చెక్కులను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదివారం నగరి టిడిపి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు.నగరి మున్సిపాలిటీ పాండురంగరాజు పురంకు చెందిన పి. జయమ్మకు 25 వేలు,పద్మావతి నగర్ పి. మురళీజి 45 వేల 228, చింతల పట్టెడకు చెందిన ఎం. పి.పార్థిబన్ కు 21 వేల 986, ప్రేమావతికి 25వేల,541, నగరి వెస్ట్ కు చెందిన సి. కమలకు లక్ష 517, ముడిపల్లికి చెందిన –కె. కావ్యకు 56 వేల,310, అయనంబాకంకు చెందిన నిఖితా సాయికి 40 వేల,932, చింతల పట్టెడకు చెందిన లక్ష్మ గంటకు లక్ష 62 వేలు, మాంగాడుకు చెందిన లోకేశ్వరికి 52 వేలు, సత్రవాడకు చెందిన కె. ఎస్. మణికి లక్ష 39 వేల 004, సత్రవాడకు చెందిన –కె. ఎస్. శరత్ కుమార్ కు లక్ష 26 వేల 851, చింతల పట్టెడకు చెందిన కె. పళనికి 35వేల,916, సత్రవాడకు చెందిన వి. వి. గురుమూర్తికి 46వేలు, ఆర్. రేవంత్ కుమార్ కు 35వేల,646, పుదు పేటకు చెందిన సి. సుబ్రమణ్యంకు 35 వేల,700, సత్రవాడకు చెందిన టి. మురుగేషన్ కు 30 వేల 786 రూపాయలును అలాగే విజయపురం మండలం మహారాజపురంలోని ఆర్. రామచంద్ర రాజుకు 47వేలు, కె వి. పురం కు చెందిన కె. దామోదర్ నాయుడుకు లక్ష 40 వేల 634 రూపాయలు,జి. ఎం. పురం కు చెందిన జి. మురళికి 2లక్షల 58 వేల 508,పుత్తూరు మండలం తడుకు కు చెందిన పి. నవనీతమ్మకు 42వేల 983, పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో వున్న నెత్తం కు చెందిన బి. నాగరాజుకు 77వేల 241,గోవింద పాలెం కు చెందిన ఏ. ఎస్. రాజేష్–2లక్ష శ్రీబఎస్. జి. ఓ. కాలనీ కు చెందిన కే. గోపాల్ రెడ్డికి 68వేల 841, వడమాలపేట మండలంలోని కల్లూరుకు చెందిన అఖిల్ కు 71 వేల 900, చెంచు కృష్ణా రెడ్డికి 40వేల. సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .

## దేశంలోనే తొలిసారి ఆంధ్రరాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వ ఘనతే



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

దేశంలోనే తొలిసారి ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్తు చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వ ఘనతేనని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఓ ప్రకటన లో పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలపై దౌర్జన్యాలు, దాష్టికాలు, దాడులు అనేక కష్టాలు పెట్టి పీడించి ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టే స్థాయికి వైసీపీ పాలకులు దిగజార్చి న ఘనత వైసీపీ ప్రభుత్వం ది అన్నారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రజాపాలన కొనసాగిస్తూ ప్రజల కష్టాలు తీరుస్తూ ఆంధ్ర రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి సారథ్యంలో సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నదని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసి ప్రజలపై అధిక భారాన్ని మోపిందన్నారు.

## వెనిజులా పై అమెరికా దాడికి ఏ.ఐ.టి.యు.సి నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండల కేంద్రంలో అమెరికా వెనిజులా దేశం పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో స్వతంత్ర దేశంగా ఉన్న వెనిజులా పై సామ్రాజ్యం దేశమైన అమెరికా దాడి చేసి ప్రజల చేత ఎన్నుకోబడిన దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురోని తన భార్య సిలియా ఫ్లోర్స్‌ను బంధించి తన దేశానికి తరలించడం చాలా దారుణ నియంతృత పోకడ అని వారు అంటూ ప్రజాస్వామ్య సంస్థలు వాదులు ఖండించాలని వారి కోరారు. వెనుజులా దేశం అమెరికాకు మారకద్రవ్యాలు తరలిస్తున్నదని సాకు చూపించి ఇలాంటి అనాగరిక చర్యకు పాల్పడడం అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి నిబంధనలకు విరుద్ధమని ప్రపంచంలోనే ఖనిజ సంపద ఆయిల్ నిల్వలు నెలవున్న దేశాల పై అమెరికా సామ్రాజ్య వాదం దాడులు నిర్వహించి ఆదేశాలను అష్టగతం చేసుకొని సంపదను దోచుకోవడం ఇది కొత్తవి కాదని గతంలో అనేక దేశాల పై ఇలాంటి చర్యలకు పాల్పడిందని వెనిజులా దేశ ప్రజలు ఇలాంటి చర్యలను ఆమోదించరని అమెరికాలో జరుగుతున్న ఆర్థిక మాంద్యం ట్రంపు పిచ్చి పిచ్చిగా తీసుకుంటున్న చర్యలను ఆ దేశ ప్రజలు ఆలోచనలను మరో వైపు మరల్చడానికి ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలను తిప్పి కొట్టాలని చంద్రశేఖర్ రెడ్డి చిన్ని రాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొడ్డి.సిద్దులయ్య, పొన్నేరి.బాల గురునాథం, కల్లూరు.వెంకటేష్, నాపా.కృష్ణమూర్తి, నాయకులు చంద్ర అన్నదొరై, ముని చంద్ర, ధనుంజయలు శెట్టి, తదితరలు పాల్గొన్నారు...



ప్రజాభూమి



# వైసీపీ ప్రభుత్వలో చంద్రగిరి నియోజకవర్గంలో పంచాయితీలు అభివృద్ధికి నోచుకోలేదు





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకి మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గ్రామస్తుల నుండి ప్రతి సమస్యను తెలుసుకొంటూ..కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తూ సాగిన పర్యటన. పేరూరు పంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో పంచాయతీ నిధులు మరియు మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ నిధులు సుమారు 70 లక్షల రూపాయలతో నూతన వాటర్ ప్లాంట్, మహిళా భవనం మరియూ నిర్మించతలచి వాటి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన త్రాగు నీరు సమస్యను సత్వరం పరిష్కరించి ప్రజలకు త్రాగు నీరు అందించాలని దిని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడు చంద్రగిరి నియోజకవర్గంలో పంచాయితీలు అభివృద్ధికి నోచుకోలేదు అని అన్నారు. గత వైసిపి పాలకులది అని అన్నారు. కూటమి ప్రభుత్వ రాకతో పంచాయితీలలో టిడిపి నాయకులు దీర్ఘకాలికంగా ఉన్న ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం



పేరూరు గ్రామంలో స్మశాన వాటిక ప్రహరీ గోడను ఎమ్మెల్యే. ఎన్టీఆర్ కాలనీలో ప్రజల దీర్ఘకాలిక సమస్య దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింతూ..వైసీపీ ప్రభుత్వ పాలనలో గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ నిధులను స్వలాభం కోసం వాడుకున్న ఘనత అభివృద్ధి పరుగులు పెడుతుంది అని తెలిపారు. మా దృష్టికి తెచ్చి పరిష్కారం చూపుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మోహన్ బాబు యూనివర్సిటీలో ప్లేస్‌మెంట్ ఫీజు పేరుతో ఫీజుల దోపిడి -ఎస్ఎఫ్ఐ తిరుపతి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం రంగంపేట దగ్గరలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం ఈఏపీసెట్ కన్వీనర్ కోటా ద్వారా చేరిన పేద విద్యార్థులను మాత్రమే లక్ష్యంగా చేసుకొని ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ పేరుతో బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ తీవ్రంగా ఆరోపించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్ అక్బర్, సహాయ కార్యదర్శులు వినోద్, తేజ లు మాట్లాడుతూ..మోహన్ బాబు యూనివర్సిటీలో కన్వీనర్ కోటా విద్యార్థులు మెరిట్‌లో సీటు సాధించి ఆర్థికంగా బలహీన కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువ మంది ఉన్నారని వీరికి చదువు సులభంగా అందేలా ప్రభుత్వం ఈ కోటాను ఏర్పాటు చేసిందన్నారు. కానీ యూనివర్సిటీ యాజమాన్యం ఈ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ఫీజును తప్పనిసరి చేసి మేనేజ్‌మెంట్ కోటా విద్యార్థులకు మాత్రం ఈ ప్లేసెమెంట్ సెల్ ఫీజు మినహాయించిందన్నారు. గతంలో రూ.15,000 రూపాయలు ఉన్న ఈ ఫీజును ఇప్పుడు రూ.40,000 రూపాయలు కు పెంచి హైదరాబాద్‌కు చెందిన ఆదియోగి ఎడ్యూవర్స్ అనే ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం పేరుతో ఈ డబ్బు వసూలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకమని క్లాసుల్లో విద్యార్థులను బెదిరించి "ఫీజు కట్టకపోతే ప్లేస్‌మెంట్లు రావు" అని ఒత్తిడి చేస్తున్నారు. ఇది పేద విద్యార్థులకు వారి కుటుంబాలకు చాలా మానసిక ఒత్తిడి కలిగిస్తోంది. జనవరి 3, 2026న ప్లేస్‌మెంట్ డ్రైవ్ కోసం జరిగిన ప్రాజెక్ట్ రివ్యూలో కూడా ఫీజు కట్టని విద్యార్థులను పాల్గొననివ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా మానసికంగా దోపిడీ చేస్తూ..వారి భవిష్యత్తును దెబ్బ తీసే విధంగా ఉందని వారు ఆగ్రహించారు. ఇదే సమస్య పైన ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ కి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ కి, ఫీజు రెగ్యులేషన్ కమిటీకి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని కలెక్టర్ కార్యక్రమం ముందు ఈ సమస్య పైన ధర్నా నిర్వహించి అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిరుపతి జిల్లా కలెక్టర్‌ని వినతిపత్రం ఇస్తామని వారు తెలిపారు. కన్వీనర్ కోటా విద్యార్థులకు ఈ రూ.40,000 రూపాయలు ఫీజును వెంటనే రద్దు చేసి అన్ని కోటాల విద్యార్థులకు సమానంగా ప్లేస్‌మెంట్ అవకాశాలు ఇవ్వాలని ఫీజు కట్టమని విద్యార్థుల పై ఒత్తిడి, బెదిరింపులు ఆపాలని, అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించి ఈ విషయం పై విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను ఏకం చేసి మోహన్ బాబు యూనివర్సిటీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు...

# రామచంద్రపురం లో అంబరానంటిన మన శంకర వరప్రసాద్ సినీ పండుగ సంబరాలు

- బలిజ పల్లెలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.
- ప్రొడ్యూసర్ కొణిదల సుస్మిత, డైరెక్టర్ అనిల్ రావి పూడిలకు ఘన స్వాగతం.
- కోడిగిత్తల అలంకరణ, గంగిరెద్దు విన్యాసం, మహిళల ముగ్గులు అద్భుతం.







ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి 12వ తారీఖున విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాను ట్రైలర్ రిలీజ్ ను సంబరాలు అంబరానంటాయి. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం, బలిజపల్లి గ్రామంలో ఆదివారం మెగాస్టార్ కొణిదల చిరంజీవి కుమార్తె, ప్రొడ్యూసర్ కొణిదల సుస్మిత, గారపాటి సాహు, డైరెక్టర్ అనిల్ రావిపూడిలు మన శంకర వరప్రసాద్ గారు సినిమా పండుగకు ముఖ్య అతిథులుగా హాజరై ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన అతిథులకు మెగాస్టార్ వీరాభిమాని పొర్లు దండాల ఈశ్వర్ రాయల్, శ్రీ కాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పగడాల మురళి, నార్ల చంద్ర శేఖర్ రాయల్, తపసి మురళి రెడ్డి, దండు లక్ష్మపతి, బలిజపల్లి యూత్, మహిళలు, పరిసర గ్రామస్తులు భజ భజంత్రీలు, డప్పులు, బాణా సంచాలు పేలుస్తూ, పండితుల వేదమంత్రాలు నడుమ పూర్ణకుంభముతో ఘన స్వాగతం పలికారు. బలిజపల్లి గ్రామంలోని శ్రీ రామాలయంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గ్రామంలోని మహిళలు వేసిన రంగువల్లికలను పరిశీలించారు. గ్రామంలో సంక్రాంతికి కట్టెల పొయ్యి పై చేసే పిండివంటలను తిలకించి, వేడివేడి రుచికరమైన మురుకులు, అత్తిరసాలను రుచి చూసి మహిళలు వంటలు చాలా మంచిగా ఉన్నాయి శభాష్ అని కితాబ్ ఇచ్చారు. , అనంతరం గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు సంకీర్తనలు, మహిళ గొబ్బిళ్ళు ఆటలు, చెక్కభజనలు ప్రొడ్యూసర్ కొణిదల సుస్మిత, గారపాటి సాహు, డైరెక్టర్ అనిల్ రావిపూడిలను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సందర్భంగా పశువుల ఊరేగింపుకు కోడిగిత్తల అలంకరణను ప్రత్యేకంగా తిలకించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమా పండుగ సభలో ప్రొడ్యూసర్ కొణిదల సుస్మిత మాట్లాడుతూ మన అందరి అభిమాన నటుడు మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమా జనవరి 12వ తారీఖున విడుదలవుతుంది..... అందరూ ఆ సినిమాను చూసి ఆదరించి..... సూపర్ హిట్ చేయాలని ప్రజలను కోరారు. బలిజ పల్లె గ్రామంలోని యువత, మహిళలు ప్రజలు గొప్ప మనసుతో సంక్రాంతి పండుగను తలపించేలా నిర్వహించినందుకు డైరెక్టర్ రావిపూడి కృతజ్ఞతలు తెలిపారు. సినిమా పండుగ సంబరాలు..... బలిజ పల్లెలో ముందస్తు సంక్రాంతి సంబరాలుగా గ్రామంలోని యువత, మహిళలు ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి – నగరి




క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేజే కుమార్ ఆధ్వర్యంలో జరిగిన నగరి 11వ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నగరి స్థానిక డిగ్రీ కళాశాల మైదానం లో క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటాను 3 శాతంకు కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. క్రీడలను, క్రీడా కారులను ప్రోత్సాహించడానికి దామినేడు వద్ద స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కు 28 ఎకరాలు ఉచితంగా కేటాయించిందని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ డిగ్రీ కాలేజ్ అంకు అర్పణ పునాదికి మాజీ ఎడ్యుకేషన్ మినిస్టర్ గా స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం కేజే కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భానుప్రకాష్ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ విద్య, వైద్యం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత. మరెన్నో ఉన్నత పదవులు కు ఎదగాలని.ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వున్నారని కొనియాడారు. కొంతమంది ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎవరు దాచుకుంటున్నారు ఎవరు దోచుకున్నారు వాళ్ళ విజ్ఞప్తికే వదిలేస్తున్న ఇంకోసారి ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు . మొత్తం 28 టీంలు మ్యాచ్ లో పాల్గొంటున్నాయని నిర్వాకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు.డి ఎస్ డి ఓ ఉదయ భాస్కర్.మాజీ ఎస్బీఎఫ్ కార్యదర్శి పిడి సురేష్.పి డి లోక.రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేజే కుమార్.నగరి టిడిపి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ . మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ.దేశమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు సోమ సుందరం. మదన్ కుమార్. నగరి నియోజకవర్గం జాతీయ కాపు సంఘం అధ్యక్షులు ఎన్.వి బాబు టిడిపి నాయకులు. సురేష్ నాయుడు. నారాయణస్వామి నాయుడు. వేణు .గుణశేఖర్. శేఖర్. ఎంబి సలీం. శ్రీధర్.రజిని. వడివేలు. మనీ .గోపి .రాము మురళి. నడింజేయన్. రాఘవ. సుశీల్.గాంధీ.అయ్యప్ప.సైదిలి.క్రీడాకారులు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత సర్పంచ్ ప్రవీణ కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం




తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు గ్రామ పంచాయతీలో పరిసరాల పరిశుభ్రతలో భాగంగా..చిలమత్తూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎల్లా ప్రవీణా కిషోర్ మరియు పంచాయతీ సెక్రటరీ లోకేష్ ఆధ్వర్యంలో చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిదేందుకు పంచాయతీలోని వీధులు మరియు రోడ్లలో ఉన్న పొడి తడి చేతను తొలగించెందుకు ట్రాక్టర్, జేసీబీలతో పంచాయతీ పారిశుధ్య కార్మికులచే చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిద్దేందుకు ఈ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా ప్రవీణా కిషోర్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ పరిశుభ్రతలో భాగంగా పరిశుభ్రత మన అందరి బాధ్యత అంటూ..పరిశుభ్రతే మన ఆరోగ్య పురోగతి, అందరు ఆరోగ్యం గా ఉండాలన్న మంచి వాతావరణం కావాలన్న మన దేశానికీ పల్లెటూరులే పట్టుకొమ్మలు అన్న మాటని గుర్తు చేస్తూ..అందరూ పరిసరాల చుట్టూ పరిశుభ్రత పాటించాలని మారుతున్న వాతావరణ ప్రభావంతో అందరూ ఆరోగ్యం పరంగా ఎటువంటి అనారోగ్య సమస్యలను దారిచేరానివ్వకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ..ప్రతి ఒక్కరు మీ మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు, ఇందులో భాగంగానే చిలమత్తూరు పంచాయతి చెత్త రహిత పంచాయతీగా తీర్చిదిదేందుకు పారిశుధ్య కార్మికులచే పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి వీధులన్నీ శుభ్ర పరచి బ్లీచింగ్ వెయ్యడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం శ్రామిస్తూనే ఉంటామని పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు...

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

ఈ నెల 5 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 05 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ. ఈ నెల 05 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కొండేపాటి సత్యనారాయణ చౌదరికి నివాళు లర్పించిన మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సోదరులు సత్యనారాయణ చౌదరి భౌతిక కాయానికి చిట్టమూరు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొండేపాటి సత్యనారాయణ చౌదరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న దువ్వూరు భారతమ్మ సత్యనారాయణ చౌదరి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కొండేపాటి గంగా ప్రసాద్ తో పాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షంచారు.

# రాష్ట్ర మైన్స్ డైరెక్టర్ దంపతులకు ఘన స్వాగతం

## ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఆతిథ్యం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ డబ్ల్యూ బి.చంద్రశేఖర్ దంపతులు సర్పదోష నివారణ పూజ నిమిత్తం శ్రీకాళహస్తికి విచ్చేయగా..హొటల్ ఎంజీఎం గ్రాండ్ వద్ద ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు.మయూర్ పుష్ప గుచ్చంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దంపతులకు శ్రీకాళహస్తి దేవాలయం దర్శనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను దగ్గరుండి నిర్వహించారు. అనంతరం హొటల్ ఎంజీఎం గ్రాండ్‌లో ఆతిథ్యం స్వీకరించిన చంద్రశేఖర్ దంపతులు, హొటల్ ప్రాంగణంలో ఉన్న రుద్రాక్ష చెట్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుడ్లూరు.మయూర్ రుద్రాక్ష మాలను వారికి బహూకరించారు. రుద్రాక్ష చెట్లను ప్రత్యక్షంగా చూడడం ఇదే తొలిసారి అని పేర్కొన్న చంద్రశేఖర్ దంపతులు, వాటిని దర్శించి పూజలు చేసే అవకాశం కల్పించినందుకు ఎంజీఎం గ్రూప్ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, జిల్లా గనుల శాఖ అధికారులు బాలాజీ నాయక్, సత్యనారాయణ, మైన్స్ లీజుదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# అయ్యా కలెక్టర్ సార్ శ్రీకాళహస్తి మండలానికి తహశీల్దార్ ని నియమించండి

- శ్రీకాళహస్తి మండలం వైఎస్సార్సీపీ మాజీ అధ్యక్షులు బర్రి హేమభూషణ్ రెడ్డి విజ్ఞప్తి
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల ప్రజలు
- ఇప్పటికే ఇద్దరు తహశీల్దార్లు మారిపోయారు
- మండలంలో పేరుకు పోయిన రెవెన్యూ సమస్యలు
- కేవలం ఆదాయ ధృవీకరణ పత్రాలకు పరిమితమైన డీటీలు
- ఇప్పటికైనా స్పందించండి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలానికి తహశీల్దార్ ను నియమించాలని శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తొండమాన్ పురము సర్పంచ్ బర్రి హేమభూషణ్ రెడ్డి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన తొండమాన్ పురములో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి మండలం అతి పెద్ద మండలమని అన్నారు. పెద్ద మండలానికి తాహశీల్దార్ లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి మండలానికి తహశీల్దార్ నియామకం ఎప్పుడు జరుగుతుందో ఆ సర్వేశ్వరునికి తెలియాలని మండల ప్రజలు వాపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలు కాలంలో ఇప్పటికే ఇద్దరు తహశీల్దార్లు వెళ్లిపోయారని చెప్పారు. ఇలా తహసిల్దార్ వెళ్లిపోవడం వలన మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తాహశీల్దార్లు వెళ్లిపోయినప్పుడు తాసిల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న డీటీలను ఇంచార్జ్ తాహశీల్దారులుగా నియమించి యమా అనిపిస్తున్నారని వాపోయారు. రెగ్యులర్ తహసిల్దార్ లేకపోవడం వలన పి.జి.ఆర్.ఎస్ కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చే స్పందన వినతులు ప్రజా దర్బార్ నుండి వచ్చే సమస్యలు ఎక్కడికి అక్కడ పేరుకు పోయాయని దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యాలయంలో ఉన్న డిప్యూటీ తాసిల్దారులు కేవలం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరుకే పరిమితం అయిపోయారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ తాహశీల్దార్ ను నియమించాలని విజ్ఞప్తి చేశారు...

# అగముడయార్లను ఓబీసీలుగా గుర్తించాలి





ప్రజాభూమిప్రతినిధి - నగరి

అగముడయార్లను ఓబీసీలుగా గుర్తించాలని అగముడయార్ సంఘం నాయకులు దయానిధి అన్నారు. ఆదివారం స్థానిక కస్తూరి కళ్యాణ మండపంలో మండలస్థాయి అగముడి మొదలియార్ సంక్షమ సంఘ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి వందలాదిగా అగముడయార్ కులస్థులు పాల్గొన్నారు. సమావేశంలో కులపెద్దలను నిర్వాహకులు దుస్సాలువలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘనాయకులు కౌన్సిలర్ దయానిధి మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి మంత్రిగా ఉన్న రెడ్డివారి చెంగారెడ్డి అగముడయార్ కులస్థులను బీసీలుగా గుర్తించడంలో సహకారం అందించారన్నారు. బీసీడీ కేటగిరిలో చేర్చడం జరిగిందన్నారు. అయితే ఆ రిజర్వేషన్ రాష్ట్రానికే పరిమితమైందన్నారు. ఓబీసీలుగా గుర్తింపు లేకపోవడంతో ఇతర రాష్ట్రాలలో జనరల్ కేటగిరిలోనే పోటీ పడాల్సి ఉందన్నారు. అయితే తమిళనాడులో అగముడయార్లను ఓబీసీలుగా గుర్తించారన్నారు. ఆ గుర్తింపు మన రాష్ట్రంలోను అందించాలన్నారు. ఐక్యమత్యంతో పోరాడితే దీనిని సాధించుకోవచ్చన్నారు. కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు 300 కుటుంబాల వారం మున్సిపాలిటీలో ఉన్నామని మనం ఒకతాటిపై కలసి నడిస్తే సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధి పథంలో నడవవచ్చన్నారు. నాయకులు వేలు మాట్లాడుతూ 220 ఇరవూ యేళ్ల క్రితం బ్రిటీష్ వారిని తరిమికొట్టిన మరుదు సోదరుల వంశానికి చెందినవారే అగముడయార్లన్నారు. ఇంత చరిత్ర ఉన్న మనం ఇప్పటి వరకు సంఘాన్ని బలోపేతం చేసుకోలేకపోయామన్నారు. నూతన సంఘాన్ని త్వరలో ఏర్పాటుచేసుకుంటామని ఆ సంఘం కుల అభివృద్ధిలో పాలుపంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరికీ కష్టసమయంలో అండగా నిలుస్తుందన్నారు. సంఘం ద్వారా మన డిమాండ్లను ప్రభుత్వంముందు ఉంచుతామన్నారు. అగముడయార్లకు ఉన్న సమస్యలు సంఘంగా వ్యవహరించినపుడే పరిష్కారమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు, యువనాయకులు పాల్గొన్నారు.

## విధేయతకు పట్టం తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మరోసారి బాలగురవం. బాబుని నియమించిన సందర్భంగా వారిని పూలమాలతో దూశాలువతో సన్మానించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో బాలగురవం బాబు ఎనలేని కృషి చేశారని వారి కృషిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరల వారికే జిల్లా పగ్గాలను అందించిందని పార్టీలోని ప్రతి ఒక్కరిని వారి కుటుంబ సభ్యులులాగా ఆదరించి రాజకీయంగా ప్రతి ఒక్కరి ఎదుగుదలను కోరేవారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, తదితరులు పాల్గొన్నారు...

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సత్కరించిన తంబిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్





జువ్వలపాలెం, బిరదవాడ, మునిరత్నం నగర్, విన్నమాల ప్రాంతాల నాయకులతో కలిసి గజ పూలమాలతో సత్కారించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి.సుబ్రమణ్యం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో టీడీపీ నుంచి వైసీపీలో వంద మంది చేరిక. నాయు డుపేట మండల పరిధిలోని విన్నమాల గ్రామానికి చెందిన తీపలపూడి నాగరాజుతో కలిసి గ్రామానికి చెందిన వంద మంది తెలుగుదేశం పార్టీని విడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి.సుబ్రమణ్యం రెడ్డి, అనీల్ రెడ్డిల సారధ్యంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కలికి.మాధవరెడ్డి, మండల అధ్యక్షులు ఒట్టూరు. కిషోర్ యాదవ్, నాయకులు కట్టా భవానీ శంకర్ రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున రెడ్డి, వాకాటి.సుధాకర్ రెడ్డి, గంధవల్లి.సిద్దయ్య, నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, పేర్నాటి రాహుల్, దారా.రవి, పాలేటి నాగార్జున, షబ్బీర్, తన్నమాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు...

## మంచి నీటి సరఫరా నాణ్యతను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ హరే రామ్ నాయక్

### బాలకృష్ణాపురంలో పర్యటన.. ఇంటింటికీ కుళాయిల పని తీరు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు





తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం లోని ఆముందూరు, సచివాలయం పరిధిలో గల బాలకృష్ణాపురం గ్రామంలో శనివారం గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుధ్య విభాగం రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ విజయవాడ, హరే రామ్ నాయక్, తిరుపతి ఆర్డబ్ల్యూఎస్ డి.ఆర్.ఈ నరేంద్ర కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మంచి నీటి సరఫరా వ్యవస్థను వారు క్షత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా ప్రజలకు అందుతున్న నీటి నాణ్యత మరియు పరిమాణం పై ఆరా తీశారు. గ్రామంలో ఇంటింటికీ మంజూరైన కుళాయి కనెక్షన్ల ఎఫ్.హెచ్.టీ.సి పని తీరును నీరు వస్తున్న తీరును అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడుగు బాల గురునాథ యాదవ్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచేటి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు...

# నిజాయితీ జర్నలిజానికి ప్రతీక ప్రజాభూమి

- శ్రీకాళహస్తిలో ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ
- పలువురు రాజకీయ నేతలు, సంస్థల చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ










ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

నిజాయితీతో కూడిన జర్నలిజం, ప్రజా సమస్యల పై నిరంతర పోరాటం చేసే ప్రజాభూమి దిన పత్రిక క్యాలెండర్‌కు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విశేష ఆదరణ లభిస్తోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, సంస్థల ప్రతినిధులు ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆర్సీ ఇన్చార్జి పెరిమిడి.రఘు ఆధ్వర్యంలో ప్రజాభూమి ఘనంగా ఆవిష్కరిస్తూ అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తలపా దామోదరం రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న పత్రికగా ప్రజాభూమి నిలుస్తోందని ప్రశంసించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సూర.సురేష్, నాయుడు మొబైల్స్ సిబ్బంది చేతుల మీదుగా కూడా ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రజల పక్షన నిలిచే వార్తలతో ప్రజా భూమి విశ్వసనీయతను సంపా దించుకుందని ఆయన పేర్కొ న్నారు. ఇదే క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొట్టం బేడు మండల అధ్యక్షుడు డాక్టర్ కోకిల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్లు ఆవిష్క రించడం జరిగింది. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడే పత్రికగా ప్రజాభూమి మరింత ముందుకు సాగాలని ఆకాం క్షంచారు. విభిన్న పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదిక పై ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆవిష్క రించడం పత్రికకు లభిస్తున్న విశ్వాసానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజలతో కలిసి ప్రజల కోసమే పని చేస్తున్న ప్రజాభూమి ప్రయాణం మరింత బలపడాలని వారు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు రిపోర్టర్ సుధీర్ పాల్గొనారు...

# మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ తిరుపతి పర్యటన

- ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్, ఎస్పీ
- మారిషస్ దేశాధ్యక్షులు వారి పర్యటనలో లోపాలు ఉండరాదు : జాయింట్ కలెక్టర్ ఎస్. మౌర్య
- పక్కాగా బందోబస్తు నిర్వహణ ఉ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:





మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ కె ఈ నెల 6,7 వ తేదీలలో రెండు రోజుల పర్యటన భాగంగా తిరుపతి, తిరుమల శ్రీకాళహస్తి పర్యటన సందర్భంగా ముందస్తు సెక్యూరిటీ ఏర్పాట్లపై సమావేశమైన జిల్లా జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి) శ్రీమతి ఎస్.మౌర్య, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6, 7 న మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ కె తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎస్. మౌర్య స్పష్టం చేశారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడుతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎస్. మౌర్య మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ కె తిరుమల తిరుపతి పర్యటన నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబంధనల మేరకు పరీక్షించాలని ఆదేశించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలని తెలిపారు. ప్రముఖులకు భోజన, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఎయిర్‌పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ అంశాలు, కేటాయించిన విధుల్లో అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎస్ఓను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి నాగబాబు అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణ రావు, వెంకటరాముడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, ఐబీ అధికారి శిరీషా, డీఎస్పీలు రామకృష్ణాచారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్, డీఐపీఆర్ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ..!

-- కార్పొరేట్ల కోసం ఇచ్చే భూములు మాకివ్వండి అభివృద్ధి చేసి చూపెడతాం సిపిఐ జిల్లాకార్యదర్శి పి.మురళి..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:




స్వాతంత్ర పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి స్పష్టం చేశారు. చంద్రగిరి మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీ వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు చంద్రగిరి మండలం పార్టీ సభ్యులకు ఒక్కరోజు రాజకీయ శిక్షణ తరగతులు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ భూ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. చంద్రగిరి నుండి సత్యవేడు వరకు వేలాది మంది కి సాగు భూములు, ఇళ్ల స్థలాలు ఏ ఒక్క బూర్జువా పార్టీ ఒక్క సెంటు భూమి పంచలేదు అన్నారు. కానీ సిపిఐ భూ పోరాటం ద్వారా భూములు పంచి పెట్టడం జరిగింది అన్నారు. రాజకీయాలను ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని విద్యార్థి సంఘాలకు ఎన్నికలు ఉన్నప్పుడు ఎంతో మంది రాజకీయ నాయకులు గా ఎదిగారన్నారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు రద్దు చేసిన ఘనతా చంద్రబాబు కు దక్కిందన్నారు. 10 లక్షల కోట్లు పేదల ఉపాధి కి ఖర్చు చేసిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల కోసం 28 లక్షల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం పేరు ఎందుకు మారుస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదు సమాధానం చెప్పాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతోందన్నారు. హత్యలు, అరాచకాలు చేసిన వారికి కేంద్రం అండగా ఉందని, న్యాయ వ్యవస్థను సైతం తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కలిసి నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చివేశారని తెలిపారు. ఉపాధి హామీ పథకం మార్చి వేస్తుంటే మద్దతు పలికి నేడు డిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ను దేహి అని బిక్షం ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం విలువైన భూములను వేలాది ఎకరాలు బడాబాబుల అప్పగిస్తున్నారని విమర్శించారు. అడవుల్లో ఉన్న నక్సల్స్ ను చంపి గిరిజనులను తరిమివేసి అటవీ భూములను కార్పొరేట్ లకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని ఇది నిజమైన అభివృద్ధి కాదు అన్నారు. ప్రాథమిక హక్కులైన విద్య, వైద్యాన్ని ప్రవేటు కు అప్పగించడం గొర్రెను కసాయి కి అప్పగించినట్లే అన్నారు. సిపిఐ గడచిన పోరాటాల స్ఫూర్తి తో మతోన్మాద బిజెపి శక్తులపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపును ఇచ్చారు. ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలం లో అధికారం లో లేకపోయినా రాజకీయాలలో కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లింది అని చెప్పేవారు పదే పదే ఎందుకు కమ్యూనిస్టుల గురించి ప్రస్తావిస్తున్నారో సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు . అనేక మంది పేద ప్రజానీకం సమస్యలు పరిష్కరించింది కాబట్టి నేటికి పార్టీ కి అండగా కార్యకర్తలు ఉన్నారు అని స్పష్టం చేశారు. స్వాతంత్రం అనంతరం సామాజిక రుగ్మతల పై కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసి వాటిని రూపు మాపేందుకు పాటుపడింది అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవనం మెరుగు పడాలి అంటే భూమి ఉండాలి అని దున్నే వాడిదే భూమి అని పోరాటాలు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. దున్నగలిగే వాడికే భూమి అని బి జెపి భూస్వాములకు అండగా నిలిచింది అన్నారు. అభ్యుదయ రచనలు చేస్తున్న వారిని అరెస్టులు చేస్తున్నారు అని, కాల్చి చంపుతున్నారని విమర్శించారు. చరిత్రను మార్చి వేసే కుట్రలు చేస్తున్నారు అన్నారు. బీహార్ ఎన్నికల్లో జరిగిన ఓట్ల అవినీతి బట్టబయలు అయ్యింది ఐనా మోడీ సిగ్గులేకుండా మేమే గెలిచామని చెప్పు కోవడం సిగ్గు చేటన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, శత వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 18వ తారీఖున ఖమ్మంలో జరిగే బహిరంగ సభను మన పార్టీ, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి ఎన్.శ్రీరాములు కె.వై రాజా, పాకాల మండల కార్యదర్శి ప్రకాష్ లక్ష్మపతి, రవి పార్వతి, దేశమ్మ, సునీల్, షరీఫ్, బుజ్జి, పద్మావతి పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677